నవతెలంగాణ 1

హైదరాబాద్

శనివారం 21 జనవరి 2023

జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ.15,600 ఇవ్వాలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనం రూ. 15,600 ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వారం రోజుల పాటు ప్రతి కార్మికుడూ నల్ల బ్యాడ్జి ధరించి పని చేస్తూ నిరసన తెలపాలని సీఐటీయూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్. శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్, క్యాషియర్ షీలా, పద్మ విటల్, సుల్తానా పాల్గొన్నారు.



అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ బస్టాండ్ నుంచి సైట్ 3 వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా, అక్రమంగా పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్లు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు తనిఖీలు చేసి, అక్రమ వాహనాలు పార్కింగ్ చేసే యజమానులపై చర్యలు తీసుకున్నారు. తాళాలు వేసి ఉన్న వాహనాలను క్రేన్ సాయంతో ప్రత్యేక వాహనంలోనికి తరలించి స్టేషన్‌కు తరలించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలనీ, వాహనాలు పార్కింగ్ స్థలాలలో మాత్రమే పెట్టుకోవాలనీ, రోడ్డు పక్కన పెడితే జరిమానాలు విధిస్తామని వాహనదారులను హెచ్చరించారు.



స్కాలర్‌షిప్ రేట్లు పెంచి విద్యార్థులకు పూర్తి ఫీజు మంజూరు చేయాలి

- పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్స్ రేట్లు పెంచాలి
- 24న విద్యార్థులు తరగతుల బహిష్కరణ కలెక్టరేట్లు, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి, ధర్నా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్స్ రేట్లు పెంచి పూర్తి ఫీజులు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ విద్యార్థి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్ షిప్స్ ఐదేండ్ల క్రితం నిర్ణయించినవి అని తెలిపారు. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో రూ.20వేల స్కాలర్ షిప్స్ ఇస్తుంటే మన రాష్ట్రంలో కేవలం రూ. 5,500 మాత్రమే ఇస్తున్నారనీ, రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ ఈ బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు. ఫీజు బకాయిలు రూ.3,500 కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. బీసీ కాలేజీ హాస్టళ్లకు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. బీసీ సంక్షేమశాఖ దిక్కులేని శాఖగా మారిందన్నారు ఈ శాఖకు కమిషనర్ లేడు బీసీ కార్పొరేషన్‌కు ఎండీ లేదన్నారు. బీసీ గురుకుల సొసైటీకి ఐఏఎస్ లేరన్నారు. శాఖలలో సరైన సిబ్బంది లేరని తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ బడ్జెటును రూ.200 కోట్లకు పెంచి అన్ని పోటీ పరీక్ష లకు కోచింగ్ ఇవ్వాల న్నారు. ప్రతి బీసీ కుటుంబానికీ బీసీ బంధు వర్తింపజేయాల న్నారు. పూర్తి ఫీజులు, స్కాలర్ షిప్‌ల కోసం 24వ తేదీన కలెక్టరేట్లు, తహసీల్దార్ల కార్యాల యాల ముట్టడికి విద్యార్థి లోకం పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సం ఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి, బీసీ సంఘర్షణ సమితి నాయకులు నరసింహగౌడ్, అనంత ˘య్య సుధాకర్, రావులరాజు, నాయకులు దీపికబిల్లా, నిర్మల పాల్గొన్నారు.



వీధి వ్యాపారులపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీనా
- వీధి వ్యాపారుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠి సుల్తాన్ బజార్ వీధి వ్యాపారాలపై పిట్టి కేసులను ఆపాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీనా డిమాండ్ చేశారు. శుక్రవారం వీధి వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా కోఠి సుల్తాన్ బజార్‌లో ర్యాలీ నిర్వహించారు. వీధి వ్యాపారులపై ట్రాఫిక్ పోలీస్ వేధింపులు ఆపాలనీ, జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం విడనాడాలన్నారు. 2014 చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో చట్టంలో ఉన్నట్టు నిర్ణయం చేయాలన్నారు. మెట్రో లైన్ వాళ్ళు నెలకి రూ.4.500 రెంటు బలవంతంగా వసూలు చేస్తున్నారనీ, రెంటు తీసుకుని వీళ్ళకి కరెంటు సౌకర్యం, వాటర్ సౌకర్యం లాంటివి కల్పించడం లేదన్నారు. లాటరీ సిస్టంగా స్టాల్స్ నామినల్‌గా ఏర్పాటు చేశారు. చిరు వ్యాపారం చేసుకునే ప్రతి కార్మికునికీ స్టాల్స్ ఏర్పాటు ప్రభుత్వమే దగ్గర ఉండి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీరిపై విపరీతంగా పిట్టి కేసులు, చలాన్లు వేయవద్దనీ, అవుట్ సైడ్ జాబ్ చేసుకునే వారికి స్టాల్స్ ఇవ్వడం చాలా దుర్మార్గం అన్నారు. అర్హులైన వారిని గుర్తించి అక్కడ వ్యాపారం ఏండ్లుగా చేసుకుంటూ స్టాల్స్ లేని వాళ్ళందరికీ వెంటనే స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ, వ్యాపారస్తులకి టీవీసీ సమావేశం లేకుండా నిర్ణయించరాదనీ, వెండింగ్ జోన్‌కి ఏర్పాటు చేయాలనీ, వెండింగ్ సర్టిఫికెట్లు కలిగి ఉన్న విక్రయితలను వేధించటం లేదా తొలగించటం ఆపాలనీ, విక్రయితలు అందరికీ వెల్డింగ్ సర్టిఫికెట్ జారీ చేయాలనీ, ఏదైనా వాణిజ్య పరిష్కారం పై వీధి వ్యాపారులకు మొదటి హక్కు ఉండేలా చూడాలనీ, చిరు వ్యాపారస్తులందరికీ లేబర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సిటీ కళాశాల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ పునరంకితం కావాలి

- పర్యాటక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా

నవతెలంగాణ-ధూల్‌పేట్

సిటీ కళాశాల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ పునరంకితం కావాలని పర్యాటక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. కళాశాల ఆలుమ్ని కమిటీ, ఐక్యూఏసి సంయుక్తంగా "నూతన విద్యా విధానం 2020-ఉన్నత విద్యా సంస్థలలో స్థిరమైన శ్రేష్ఠత సాధనలో పూర్వ విద్యార్థుల పాత్ర-అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఉప్పల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను కేబినెట్ హోదా కలిగిన పదవిలో ఉన్నపటికీ సిటీ కళాశాల పూర్వ విద్యార్థినని చెప్పుకోవడానికి గర్విస్తానని తెలిపారు. వందేండ్ల ఘన చరిత్ర గల సిటీ కళాశాల దేశంలో సమున్నత విద్యాసంస్థ అని కొనియాడారు. ప్రయివేటు కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థుల కంటే ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు బహుముఖీన రంగాల్లో ప్రతిభవంతులుగా రాణిస్తారని చెప్పారు. విద్యార్థులు జ్ఞానార్జనతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల వైపు కూడా దృష్టి సారించి తద్వారా జీవితంలో ఉన్నతిని సాధించాలని సూచించారు. పర్యాటక రంగంలో ఉన్న విస్తృతమైన ఉపాధి అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకోవటానికి సంబంధిత కోర్సులను శ్రద్ధగా అభ్యసించాలన్నారు. పర్యాటక రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన విధానాన్ని అమలు చేస్తున్నదనీ, ఇది మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. సిటీ కళాశాలకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తాను ముందు నిలిచి కళాశాల ప్రగతికి దోహదపడతానని హామీనిచ్చారు. నూతన విద్యావిధానం-పూర్వ విద్యార్థుల పాత్రపై ప్రత్యేకంగా జాతీయ సదస్సును నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో పూర్వ విద్యార్థులైన సీనియర్ ఆచార్యులు వెంకట రాజాం, హైకోర్ట్ పూర్వ రిజిస్ట్రార్ విద్యాధర్ భట్ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణకు శ్రద్ధ వహించాలని యోగా గురువుగా దేశవిదేశాలలో రాణించిన వెంకట రాజాం అన్నారు. తాను ఈ ఘనత సాధించటానికి సిటీ కళాశాల ఎంతో దోహదం చేసిందనీ, ఈ కళాశాల పునరుద్ధరణకు పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పూనుకోవాలన్నారు. ప్రస్తుతం సిటీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ బాధ్యులుగా ఉన్న విద్యాధర్ భట్, సంఘాన్ని బలోపేతం చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీనిచ్చారు. ఈ ప్రారంభ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాల భాస్కర్ అధ్యక్షత వహించిన సదస్సులో మాజీ శాసన సభ్యులు ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ పాత్రికేయులు, రచయిత మందలపర్తి కిశోర్, సీనియర్ పాత్రికేయులు, సామాజిక విశ్లేషకులు పాశం యాదగిరి, సిటీ కళాశాల పూర్వ అధ్యాపకులు, రచయిత్రి డాక్టర్.పరిమళా సోమేశ్వర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి వచ్చిన ఆచార్యులు, అధ్యాపకులు పరిశోధనా పత్రాలను సమర్పించారు. సాంకేతిక సదస్సులను డాక్టర్.శ్రీనివాస్, డాక్టర్.శంకర్ కుమార్ సమన్వయం చేశారు. ఈ సదస్సులో సంచాలకులు డాక్టర్.పావని, డాక్టర్.భాస్కర్, డాక్టర్. రఘూన్సీ, డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.శారద తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

శాశ్వత డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగ్ అంబర్ పేట డివిజన్‌లోని జామ్మా మసీదు, భరత్ నగర్ లోని గజానంద్ గడ్డ వరకు రూ.48 లక్షలతో నూతన డ్రయినేజీ పనులను ప్రారంభించామనీ, త్వరలోనే బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ను సమస్యలను అడిగి తెలుసుకుని.. కాలనీలో ఎత్తుగా పెరిగిన చెట్లను తొలగించాలనీ, కొన్ని చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ స్తంభాలను సరి చేయించాలనీ, రోడ్డు మరమ్మత్తు పనులు చేయించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం రామకృష్ణ, ఏఈ మాజిద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు చంద్రమోహన్, చుక్కా జగన్, మిర్యాల రవీందర్, అరుణ్ కుమార్‌రెడ్డి, ధార యోబు, తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రాజు ఏసీపీ (బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫీస్) బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు, కేర్ ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O S No. 1613 of 2019

Between
M/s. Karnataka Bank Ltd.,
Uma Nagar Branch .... Plaintiff
And
Sri P. Munindhar and others .... Defendants

NOTICE

To
1. Sri P. Munindhar
S/o. Sri P. Venkaiah G Omayya
Aged Major, Occ : Business
2. Smt. P. Lalitha
W/o. Sri P. Munindhar
Aged Major, Occ: Housewife

Both R/o. Plot No. 310 & 311, Satya Nagar, New Maruthi Nagar, Kothapet, Hyderabad - 500 060.

Take Notice that the Plaintiff has filed the above suit against you for recovery of Rs. 1,39,743/- along with future interest and costs and the case is posted to 15/02/2023 at 10.30 a.m. for your appearance. Failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
G. RAMESH BABU
S. MANOHAR RAO
G. VAMSHI KRISHNA
Advocates
5-4-778/1, Abids,
Hyderabad - 500 001.

IN THE COURT OF THE HON'BLE V ADDL.SENIOR CIVIL JUDGE, C.C.C. AT: HYDERABAD
O.S. NO. 1639 OF 2018

Between:-
K. Mamatha and another ....Plaintiffs
And
A. Manorama and others ....Defendants

SUMMONS

To:
A. Anil S/o Late A. Suri Babu, R/o H.NO. 1-4-308/21/7/1, Bholakpur, Hyderabad.
Take notice that the above named Plaintiffs K. Manatha and another has institutedassuit for partition. The above suit stands posted to 09.02.2023 at 10:30 A.M. beforetheabove said Hon'ble Court calling for objections if any fromyou andfor yourappearance. If you fail to appear on the date and time mentioned above either inpersonor through pleader, the matter will be heard and decided in your absence in accordancewith law.

SUIT SCHEDULED PROPERTY

All that part and parcel of house bearing no. 1-4-308/21/7, Part (Northern Portion) admeasuring 182.5 Square Yards, Situated at Bholakpur, Hyderabad bounded by:
North : 30' Wide Road; South : Portion of House NO. 1-4-308/21/7;
East : House No. 1-4-308/21/8;
West : House NO. 1-4-308/21/6;

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
Sd/-
MALIPEDDI SRINIVAS REDDY
Advocate
Flat No 501, Shravana Sri Heights, H.No. 12-1-79, Anandi Enclave, Bandlaguda, G.S.I. Hyderabad
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE SENIOR JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT :: AT: CHEVELLA
O.S.NO. 85 OF 2015

Between:
Sama Neelamma and Another ....Plaintiffs
A N D
Sama Narsimha Reddy and others ....Defendants

To,
D-3. G.Ravinath S/o Late G.Pandurangaiah,
Aged about 55 years, Occ; Business,
R/o H.No.6-3-900/10, Flat No.202,
Susmitha Enclave,
Somajiguda, Hyderabad.

NOTICE

That the plaintiffs filed the suit for partition and separate possession vide O.S.No.85/2015 on the file of the Hon'ble Senior Civil Judge, Chevella, Ranga Reddy District at Chevella against you and other defendants in respect of the suit schedule propert and Hon'ble Court ordered to publish the notice for your appearance, so as to receive your objections if any and the matter has been posted to Dt.23.01.2023 at 10:30 a.m. therefore you are requested to appear before the above said court either in person or through your authorized counsel, otherwise the matter will be adjudicated in due process of law.

[BY ORDER OF THE COURT]
P.MADHUSUDHAN REDDY
ADVOCATE
Flat No.G-6, Omchaitanya Samrudhi Apartments, Beside Bhavani Brothers Cloth Showroom, Langer House, Hyderabad. Cell No: 9849564092

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DIST. AT L.B. NAGAR
O.S. NO. 1188 OF 2022

BETWEEN:-
Mohammed Akram All Naser and another .....Plaintiffs
AND
MD. Asif All .... Defendant

To,
MD. Asif Ali s/o MD. Yakub Ali
Aged about 40 years, Occ: Business
R/o H.No. 5-5-836, Plot Nos. 77 & 80, Jahangirnagar Colony, Chinthalkunta, L.B. Nagar, R.R. Dist. .....Defendant

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for Perpetual Injunction against you and the said matter is posted on 06-02-2023. If you are having any claim or objection, then you may appear before the above said Hon'ble Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
MD. HABEEB
MD. AFZAL BEEYABANI
Advocates
Cell: 7013846315, 9010400011

IN THE COURT OF THE HON'BLE VIII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR.
M.V.O.P. No. 586 OF 2017

Between:
Nelapatla Sadguru ....Petitioner
AND
M/s.R.B.Saxena & Sons
And 3 others ....Respondents

To
Respondents No.2 & 4 :
1) Rathlavath Kishan, S/o.Dasu, Aged about 45 years, Occ:Driver, R/o.H.No.1-69, Gudithanda, H/o.Appareddypalli Village, Madgul Mandal, Ranga Reddy District.
2) Medipalli Sriramulu, S/o.Bikshapathi, Aged about 44 years, Occ: R.T.C. Driver, R/o.H.No.3-51, Japal Village, Manchal Mandal, Ranga Reddy District.

Please take notice that the above named Petitioner had filed the above Petition against both of you and others for compensation, through M.V.O.P.No. 586 of 2017 on the file of the Hon'ble VIII ADDITIONAL DISTRICT JUDGE, R.R. District, at L.B.NAGAR. In the above M.V.O.P.No. 586 of 2017 as both of you are not taking the notice and avoiding the same, thus the Hon'ble Court was please to order notice through substitute service, by publishing the same in the news paper. Thus, take notice that the above M.V.O.P is posted to 08-02-2023 for your appearance.
Therefore please take notice and appear in person or through advocate before this Hon'ble VIII ADDITIONAL DISTRICT JUDGE, R.R. District, at L.B.NAGAR on 08-02-2023 at: 10:30 AM. Failing which the matter will be adjudicated in your absence.

//**By the Order of the Hon'ble Court**//
T.NAGARAJU
ADVOCATE,
H.No.17-1-391/1/25, FLAT No.401, SRIVENKATESWARA RESIDENCY, S.B.H,OFFICERS COLONY, Saidabad, Hyderabad-500059.
Cell No.9848885849.

IN THE COURT OF HON'BLE XV ADDL. JUNIOR CIVIL JUDGE: : AT KUKATPALLY
O.S.NO.1229 OF 2021

Between:
1. Ms.P.Sita, W/o. Late Dr.P.V.S.Rama Raju, Aged about 49yrs, Occ: Housewife,
2. Mr.P.Vijay Varma,D/o. Late Dr.P.V.S.Rama Raju
Aged about 37 years, Occ: Employee,
3. Mr.P.Ajay Varma,D/o. Late Dr.P.V.S.Rama Raju
Aged about 33yrs, Occ: Employee,
All are R/o. H.No.Flat No.503, A-Block Vishal Towers, A.S.Raju Nagar, Near Indo English High School, Kukatpally, Hyd., Telangana-072.
...Plaintiff/s No.1 to 3
And
1. All Concerned
2. The Thasildhar, Kukatpally, Hyderabad, Telangana ....Defendant/s

Whereas the Plaintiffs No.1 to 3 have filed suit for Declaration to declare them as Legal heirs of Late Sri Dr.P.V.S.Rama Raju who died on 22.09.2014 for legal status and for other reliefs in respect of schedule properties & to show before authorities and if Defendants No.1 or any person having any claim or any objection towards the same to appear either in person or through Pleader on 16.02.2023 at 10:30a.m. forenoon before the above mentioned Court. If Defendants No.1 or any person fail to appear the Court shall proceed and decide the matter ex-parte against you.

SCHEDULE-A

All that the Shop No.8a, in shopping Complex, KPHB Colony, bearing Muncipal Nos.15-25-890/6/8a, Telangana State bounded By:- NORTH : 6 feet., SOUTH : APHB Water Works Board., EAST : Road. WEST : APHB .

SCHEDULE-B

All that the Shop No.9a, in shopping Complex, KPHB Colony, bearing Muncipal No. 15-25-890/6/9a, Telangana State bounded By:- Telangana State and bounded on the:- NORTH : APHB premises., SOUTH : Shop No.8/A., EAST : Road. WEST : APHB Premises.

"BY THE ORDER OF THE COURT"
B.SRIHARI
ADVOCATE
E.No. TS/3412/01
Email: bathinasrihari@gmail.com
D.NO.11-7-83(C-82), HUDA COLONY, SAROORNAGAR, HYDERABAD, TELANGANA-35. Cell: 9848933570

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTIRCT JUDGE R.R. DISTRICT, AT:: L.B. NAGAR
O.S. No. 43 OF 2023

Between:-
Smt. Donuru Anandha Jyothi & 3 others ....Plaintiffs
AND
All concerned. .....Defendant

To,
All concerned. .....Defendant

Please take notice that the above named Plaintiffs have filed the above suit for Declaration to Declare them as legal heirs of Late. Donuru Sudarshan Reddy, who died on 10-02-2022. The said suit was stands posted on 02-03-2023 at 10-30 A.M before the said Hon'ble Court. If anybody are having any objection/s to declare the Plaintiffs as Legal Heirs of Late. Donuru Sudarshan Reddy, they may appear before the said Hon'ble Court on 02-03-2023 at 10-30 AM, otherwise the matter will be heard and decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. GOLI VIPLAV REDDY
ADVOCATE,
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70.
9848283777.
Counsel for Plaintiffs

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, R.R DISTRICT AT: MEDCHAL
O.S No. 222 / 2021

Between:-
Thadem Ramulamma Nee keesari Ramulamma.. ... Plaintiff
Keesari Shanthamma & Ors.. ... Defendants

Suit Summons to Defendants 1, 2, 3, 4, 7, 8, & 9

1. Keesari Shanthamma W/o Late K. Satyanarayana, Aged. Major, Occ. Household.
2. Keesari Narsimha S/o Late K. Satyanarayana, Aged. Major, Occ. agriculture
3. Keesari Pentaiah S/o Late K. Satyanarayana, Aged. Major, Occ. agriculture.
(All R/o Nearby Masjid, Upperpally Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District, Telangana)
4. Vallapu Saraswathi Nee Keesari Saraswathi w/o V. Yadgiri, Aged. Major, R/o H.No. 2-10., Upperpally Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District, Occ. Household.
5. Vallapu Satyanarayana S/o Late V. Rajalingam, Aged. Major, R/o H.No. 6-49, Upperpally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Occ. agri.
6. Vallapu Yadagiri S/o Late V. Rajalingan, Aged. Major, R/o H.No. 2-10, Upperpally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Occ. agri.
7. Vallapu Ganesh S/o Late V. Rajalingam, Aged. Major. R/o H.No. 5-13, Upperpally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Occ. agri.
... Defendants 1, 2, 3, 4, 7, 8 & 9

The Defendants 1, 2, 3, 4, 7, 8 & 9 may please take notice that the Plaintiff has instituted the subject suit for Partition seperate possession of her share in the suit scheduled properties and the said civil suit stands posted to 23.01.2023 at 10.30 A.M on the file of the Hon'ble Principle Junior Civil Judge. Medchal for the appearance of the 1st, 2nd, 3rd, 4th, 7th, 8th and 9th Defendants herein.
Therefore, if the above named Defendants fail to appear before the Hon'ble Pri Junior Civil Judge Court, Medchal on 23.01.2023 at 10.30 A.M in person or, through Counsel duly instructed, matter shall proceed Ex-parte.

// **By Order** //
M/s Rakesh Sanghi
B. Avinash
Advocates
HYDERABAD

IN THE COURT OF THE HON'BLE VIII ADDL. DISTIRCT JUDGE R.R. DISTRICT, AT:: L.B. NAGAR
I.A. NO. 461 OF 2022
IN
I.A. NO.147 OF 2020
IN
O.S. No.1365 OF 2017

Between:-
Smt. Sandhya Daga & others. ...Petitioners/Petitioners/Plaintiffs
AND
K. Ramulu & others. ...Respondents/Respondents/Defendants

To,
(1) V. Subhash Rao, S/o. Babu Rao, Aged about 55 Yrs, Occ: Pvt. Employee, R/o. H.No: 5-4-579, Station Road, Nampally Hyderabad. -001.
(2) Kumari. V. Sncha Arya, D/o. V. Subhash Rao, Aged about 17 Yrs, Occ: Student, Being Minor Represented by her natural father cum guardian,
i.e. V. Subhash Rao, R/o. H.No: 5-4-579, Station Road, Nampally Hyderabad -001.
... Respondents No.71 & 72/ Defendant. No.71 & 72

Please take notice that the above named Petitioners/Petitioners/Plaintiffs have filed the above Interlocutory Application with IA No. 461 of 2022 in IA No. 147 of 2020 in in OS No. 1365 of 2017 U/Or XXII, Rule-4, R/w Sec 151 of CPC to brought Both of You on record as proposed Respondents/ Defendants No. 71 & 72 in the above suit, as you both are being legal heirs of Late. Archana Subhash (Respondent 16/ Defendant No.16) and the matter is posted on 03-02-2023 for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 03-02-2023 at 10-30 a.m. by person/s or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. GOLI VIPLAV REDDY
S. Ashok Kumur Reddy
R. Santhosh Kumar Ready
ADVOCATES,
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70.
9848283777.
Counsel for the Petitioners/Plaintiffs

PUBLIC NOTICE

The General public are hereby informed that Sri. Gurram Naresh S/o. Sri. Gurram Sathaiah aged about 24 years, Occ: Service, R/o. plot No: 147, Shivapuri colony, Lanco Hills, Manikonda, Puppalaguda, R.R. District, approached my client M/s. Shriram Finance Ltd. Himayathnagar, Direct Channel Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 7626/2021, dated 27.7.2021, regd., by S.R.O., Serilingampally in his favour with my client towards secure the loan amount. If any person's or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the house No: 2-4/255 PTIN No: 1261111362, House No: 2-4/255/1 (PTIN No: 1261111362, (consisting ground, first, second and Third floor), admeasuring 120 sq yards or equivalent to 100.32 sq mtrs, having plinth area 4000 sq feet. situated at within the limits Gramakantam of Manikonda Jagir village, Gandipet Mandal, R.R. District and bounded by:
North - Road, South - House No: 2-4-332, East -House No: 2-4-254, West - Neighbours

Sd/-
(N.V.RAMANA MURTHY)
Advocate
1-2-215/15/2, DOMALGUDA, HYDERABAD. PHONE : 9440142424

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: RANGA REDDY DISTRICT :: AT, CHEVELLA
I.A.No. 405 of 2013
IN
OS.No. 132 of 2012

Between:-
Smt. K. Lalitha and others ....Petitioners/Plaintiffs
AND
Smt. Kalavathi Bai and others ..... Respondents/Defendants

To,
1. Syed Sarosh Inayathullah, S/o. Syed Inayarhullah,
Aged about 51 years, Occ: Business, R/o. H.No.3-6-307/A/B, Hyderguda, Hyderabad. **(Respondent-5)**
2. Samea Syed Sarosh, W/o. Syed SaroshInayarhullah,
Aged about 40 years, Occ: Business, R/o. H.No.3-6-307/A/B, Hyderguda, Hyderabad. **(Respondent -6)**

Take notice that above named plaintiffs filed the above suit against Smt. Kalavathi Bai & others for Partition and Separate Possession in respect of land admeasuring Ac. 1-24, in Sy. No.386/A4, Ac.0-34 Gts in Survey No.432/A3, and Ac.0-23 Gts in Sy No.449/A3 total admeasuring Ac.3-01 Gts, respectively, situated at Kanakamamidi Village, and Grampanchayat, Moinabad Mandal, Ranga Reddy District, they also filed I.A.No.405 of 2013 to implead both of you in suit as the defendant Nos.5 & 6. The above suit and I.A are stand posted to 30.01.2023 for your appearance and counters if any. Therefore, you above both are directed to appear in person or through advocates on 30.01.2023 at 10:30 AM before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M.MAHESH
Advocates
Plot No.332-B, Road No.82, Film Nagar, Jubilee Hills, HYDERABAD.
COUNSEL FOR THE PLAINTIFFS.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT :: AT, CHEVELLA
I.A.No. 406 of 2013
IN
I.A.No.525 of 2012
IN
OS.No. 132 of 2012

Between:
Smt. K. Lalitha and others .....Petitioners/Petitioners/Plaintiffs
AND
Smt. Kalavathi Bai and others ...Respondents/Respondents/Defendants

To,
1. Syed Sarosh Inayathullah, S/o. Syed Inayarhullah,
Aged about 51 years, Occ: Business, R/o. H.No.3-6-307/A/B, Hyderguda, Hyderabad. **(Respondent-5)**
2. Samea Syed Sarosh, W/o. Syed SaroshInayarhullah,
Aged about 40 years, Occ: Business, R/o. H.No.3-6-307/A/B, Hyderguda, Hyderabad. **(Respondent -6)**

Take notice that above named plaintiffs filed the above suit against Smt. Kalavathi Bai & others for Partition and Separate Possession in respect of land admeasuring Ac. 1-24, in Sy. No.386/A4, Ac.0-34 Gts in Survey No.432/A3, and Ac.0-23 Gts in Sy No.449/A3 total admeasuring Ac.3-01 Gts, respectively, situated Kanakamamidi Village, and Grampanchayat, Moinabad Mandal, Ranga Reddy District, they also filed I.A.No.406 of 2013 to implead both of you in I.A.No.525 of 2012, as the respondent Nos.5 & 6. The above suit and I.A are stand posted to 30.01.2023 for your appearance and counters if any. Therefore, you above both are directed to appear in person or through advocates on 30.01.2023 at 10:30 AM before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M.MAHESH
Advocates
Plot No.332-B, Road No.82, Film Nagar, Jubilee Hills, HYDERABAD.
COUNSEL FOR THE PLAINTIFFS.

తెలంగాణ గిరిజన సంఘం మూడో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-వనస్థలిపురం

తెలంగాణా గిరిజన సంఘం 3వ రాష్ట్ర మహాసభలు మార్చిలో మిర్యాగూడ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా ఈ నెల 21వ తేదీన మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్నట్టు ఈ సమావేశానికి గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ కోరింది. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ పాండు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ గోపి నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంను జయ ప్రదం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించి రాష్ట్ర మహాసభలు విజయవంతం అయ్యేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, భీమా నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-సంతోష్‌నగర్



నిరుపేద సంక్షేమ పథకాలు అభివృద్ధి వైద్య శిబిరాలు సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని సంతోష్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ అన్నారు. సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో సందర్శించారు. ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రజలందరూ కంటి వెలుగు రెండో విడత లో భాగంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పారదర్శక పరిపాలనే ధ్యేయం

- విమర్శలను స్వీకరిస్తాం.. అభివృద్ధి కోసం ముందుకు సాగుతాం
- పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి





నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు పారదర్శకంగా పరిపాలన అందించి కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు విమర్శలను సైతం స్వీకరించి అభివృద్ధి వైపు ముందుకు సాగుతామని పీర్జాదీగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం మేయర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 22 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

కౌన్సిల్ లో చర్చించిన అంశాలు :

స్వచ్ఛ సర్వేక్షన్- 2022 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.2 కోట్లను శానిటేషన్ విభాగానికి అవసరమైన 5 స్వచ్ఛ ఆటోలు సుమారు రూ43 లక్షలు, వార్డ్ వారీగా రూ.10 లక్షలతో కంపోస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం, రూ.50 లక్షలతో డీఆర్‌సీసీ సెంటర్ ను అభివృద్ధి చేయడం, రూ.40 లక్షల తో 1 జేసీబీ కొనుగోలు, రూ 6 లక్షలతో రెండు ట్రిప్పింగ్ ట్రాలీల కొనుగోలు, రూ15 లక్షలతో 2 ట్రాక్టర్లు, రూ10లక్షలతో సమీకృత వ్యర్థ పదార్థాల శుద్దీకరణ పార్క్ యందు స్వచ్ఛ ఆటోలు, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించుటకు అవసరమైన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తి స్థాయిలో ఆదునీకరించడం, స్వచ్ఛ వాలంటీర్లకు గౌరవ వేతనం అందించుటకు రూ26 లక్షలకు కేటాయిస్తూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. తాగునీటి సమస్య లేకుండా క్రమంతప్పకుండా మంచినీరు సరఫరా చేసి, అవసరమైన చోట కొత్త పైప్ లైన్ తో పాటు జంక్షన్ నిర్మించడం జరుగుతుందన్నా రు. వీధి వ్యాపారుల కోసం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న "స్ట్రీట్ వెండింగ్ జోన్ " త్వరగా పూర్తి చేసి అర్హులైన వారికి అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో దోమల నివారణకు అవసరమైన కొత్త ఫాగింగ్ మిషన్లను కొను గోలు చేయడంతో పాటు చెరువుల చుట్టు ఉన్న కాలనీలతో అదనంగా ఫాగింగ్ చేయాలని సభ్యులు కోరగా దానికి కౌన్సిల్ అమోదం తెలిపింది. ప్రజల మానసిక, శారీరక దృఢత్వం కోసం వివిధ డివిజన్లలో అవసరమైన చోట ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పలు డివిజన్లలో అవసరమైన చోట కరెంట్ స్తంబాలను ఏర్పాటు చేయాలని సభ్యు లు విద్యుత్ అధికారులను అడగడంతో పట్టణ ప్రగతి నిధులు మంజూరైనా వెంటనే వాటిని విద్యుత్ స్తంబాలతో పాటు ఇంటర్ పోల్స్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. వివిధ కాలానీలలో రోడ్డు గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తక్షణమే వాటిని మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. కుక్కల, పందుల, కోతుల నివారణకు అవలంబించాల్సిన ప్రణాళిక సిద్ధం చేయడం, ఓపెన్ నాలాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే వాటికి ప్రహరీ గోడ నిర్మాణం చేయవలసిందిగా అధికారులను సూచించడం జరిగింది .ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డా.పి.రామకృష్ణరావు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్, రెవెన్యూ, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మ కుంటుంబానికి ఆర్థిక సాయం అందించండి



నవతెలంగాణ-వనస్థలిపురం

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పారిశుద్య కార్మికురాలికి నష్టపరిహారం చెల్లించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 10వ తేదీన విధి నిర్వహణలో భాగంగా పారిశుధ్య కార్మికురాలు దుర్గమ్మ వనస్థలిపురం ఆటోనగర్ వద్ద పని చేస్తుండగా.. వెనుక నుంచి లారీ వచ్చి ఆమెను ఢీకొట్టింది. హుటాహుటిన ఎర్రగడ్డ ఈ.ఎస్.ఐ.హాస్పిటల్ తరలించారు. నాలుగు రోజుల అనంతరం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో దుర్గమ్మ మరణించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే వారు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ని కలిసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇందుకు నగర మేయర్ నుంచి రూ.2లక్షలు, ఈ.ఎస్.ఐ.పీ.ఎఫ్. కింద మరో రూ.12 లక్షల నగదును ఇప్పించనున్నట్టు తెలిపారు. గతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పారిశుధ్య కార్మికులు (పార్వతమ్మ లింగయ్య లక్ష్మమ్మ) బంధువులు కూడా తమ కార్యాలయంలో సంప్రదిస్తే వారికి కూడా తగు నష్టపరిహారం ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యత

నవతెలంగాణ-సరూర్ నగర్



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలో కొన్నేండ్లుగా శానిటేషన్ విభాగంలో పారిశుధ్య కార్మికురాలుగా పని చేస్తున్న మిర్యాల లక్ష్మి నాలుగు రోజుల క్రితం చనిపోయింది. విషయం తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో చిలుక మధుర ఉపేందర్ రెడ్డి లక్ష్మితో పని చేసే తోటి కార్మికులను పిలిచి వారి దశదిన కర్మకు కావల్సిన సరుకులు, క్వింటాల్ బియ్యం అందజేశారు. భవిష్యత్తులో లక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది వేణు గోపాల్ రెడ్డి, వంగాల శ్రీకాంత్, జహంగీర్, అంజి, జగదీష్, అనిల్, కలీమ్ భాయ్, శివ, మాధవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించాలి



నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా విద్యనభ్యసించాలని మోటివేటర్ వేణు కల్యాణ్ అన్నారు. శుక్రవారం ట్రస్మా ఆధ్వర్యంలో మేడిపల్లి మండల పరిధిలో తిరుమల పద్మావతి గార్డెన్‌లో న్యూచైతన్య జూనియర్ కాలేజీ సౌజన్యంతో పదవతరగతి ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు కల్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఏదైనా సాధించాలంటే తమ లక్ష్యాలను పదవ తరగతి స్థాయిలోనే నిర్దేశించుకుంటే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు. పరీక్షలకు ఇంకా రెండు నెలలు సమయం ఉన్నందున ప్రణాళికా బద్ధంగా చదివితే విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. టీచర్స్ చెప్పిన ప్రతి విషయాన్నీ పిల్లలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ మేడిపల్లి మండల శాఖ అధ్యక్షులు సామ అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదరి ఆకుల మధుకర్, కోశాధికారి సురేష్ రెడ్డి, ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, నాగరాజు, జితేందర్ రెడ్డి, ఎస్.ఎన్ రెడ్డి, నిర్మల రెడ్డి, సుఖషిణి, కవిత, న్యూచైతన్య కాలేజీ చైర్మన్ ఉదయ్ భాస్కర్, డైరెక్టర్ ప్రదీప్, మండల పరిదిలోని వివిద పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సరూర్ నగర్



సరూర్ నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెం-1, ఎరుకల బస్తీలోని డ్రయినేజీ సమస్య పరిష్కారం కోసం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి అన్నారు. కొన్ని రోజులుగా పొంగి పొర్లుతున్న డ్రైనేజీని శుక్రవారం అధికారు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. డ్రైన్ లైన్ సమస్యను వాటర్ వర్క్స్ డీజీఎం సరితకు వివరిస్తూ ఎస్టిమేషన్ చేయించారు. కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు బోయిని మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు ప్రత్యూష్, హైదర్ పాషా, ఫయాజ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి.. సుఖంగా.. సురక్షితంగా ఇంటికి చేరండి..

నవతెలంగాణ-మీర్ పేట్

సుఖంగా సురక్షితంగా ఇంటికి చేరాలంటే టీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని మిదాని డిపో మేనేజర్ ఆంజనేయులు అన్నారు. ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పించాలనే కార్యక్రమంలో భాగంగా బాలాపూర్ చౌరస్తాలో కళాకారులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం 27 బస్సులతో ప్రారంభమైన ఆర్టీసీ నేడు పదివేలకు పైగా బస్సులతో నడుస్తోందనీ, ఈ కృషి ప్రజలదే అన్నారు. ఇంతింతై ఓటుడింతై అన్నట్లుగా తెలంగాణ ఆర్టీసీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో సేవలు అందించేందుకు మంచి ఆఫర్లను తీసుకొచ్చిందని చెప్పారు. కేవలం వంద రూపాయలతో హైదరాబాద్ పట్టణంలో రోజంతా ప్రయాణం చేయొచ్చన్నారు. విద్యార్థులకు, వికలాంగులకు ప్రత్యేకమైన పాస్‌లు అందజేసి సులువైన ప్రయాణం చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం చేసుకొనే వారికి ప్రయాణంతో పాటు వెంకన్న దర్శనం కూడా చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కుమార్, బీఎస్ గౌడ్, కృష్ణ, గణేష్, యాదయ్య, పరమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-సంతోష్ నగర్



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని యాకుత్ పురా నియోజకవర్గం బీఆర్ఎస్ కన్వీనర్ ఎం.మహేందర్ యాదవ్ కొనియాడారు. శుక్రవారం కుర్మాగూడ డివిజన్ పరిధిలోని ఓం నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి పరిశీలించారు. కేంద్రానికి వచ్చే డివిజన్ వాసులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ మదనపేట్ సౌత్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు శివ యాదవ్, వైద్యులు విశిష్ట, అశరత్, ఫరూక్, సిబ్బందులు సూపర్వైజర్ నరేందర్ డి. స్వాతి, ఏఎన్ఎం పి.రీనా, స్థానికులు పాల్గొన్నారు.

కులవృత్తులకు గౌరవాన్ని ఇచ్చింది టీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-బోడుప్పల్

మరుగున పడిపోతున్న కులవృత్తులకు గౌరవాన్ని కల్పించిన ఘనత టీఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతుందని పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో పీర్జాదీగూడ రజక వృత్తిదారుల సంఘం అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమాజంలో మురికి పట్టిన బట్టలను మల్లెపువ్వులుగా తీర్చి దిద్ది సమాజానికి స్వచ్ఛత ను అందిస్తున్న ఘనత రజకులకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రజకుల కోసం లాండ్రీ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే పీర్జాదిగూడ లో రూ.45 లక్షల బడ్జెట్ తో మోడ్రన్ డ్రైక్లీనింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు గోరుకంటి కృష్ణ, సీనియర్ జర్నలిస్టు కల్వారి ఎల్లయ్య, సంఘం గౌరవాధ్యక్షుడు ముదిగొండ మల్లేష్, ఉపాధ్యక్షులు గోరుకంటి లింగం, ముదిగొండ నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి గోరుకంటి నరేందర్, జాయింట్ సెక్రెటరీ ఎర్రబోతు కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు అక్కినపల్లి రేణుక, ప్రధాన కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

ఐసీసీసీని సందర్శించిన డీఆర్‌డీఎల్ ప్రతినిధులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



అన్ని హంగులతో నిర్మించిన ఐసీసీసీని డీఆర్‌డీఎల్ ప్రతినిధులు సందర్శించారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రభుత్వం పోలీస్‌శాఖకు అందిస్తున్న సౌకర్యాలు, ఒకే గొడుగుకింద అందుతున్న సేవలపై నగర సీపీ సీవీ ఆనంద్ ప్రతినిధుల బృందానికి వివరించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన డీఆర్‌డీఎల్ ప్రతినిధులు దాని పనివిధానం, అమలు చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అత్యాధునిక సౌకర్యాలు, హైటెక్ టెక్నాలజీ ఉపయోగంపై నగర సీపీ వారికి వివరించారు. సీసీ కెమెరాల అనుసంధానం, ట్రాఫిక్ సెన్సార్‌తో సేకరిస్తున్న సమగ్రసమాచారం, వస్తున్న ఫలితాలు, వాటి పనివిధానంపై పూర్తి అవగాహన కల్పించారు. నేరస్తుల కట్టడి, విపత్తు సమయంలో తీసుకుంటున్న చర్యలు, సహాయక చర్యలపై వివరించారు. అత్యవసర సమయంలో డయల్ 100 సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతినిధుల బృందం పైఅంతస్తులోని హెలీ ప్యాడ్‌తోపాటు ఆడిటోరియం, భవనంలోని ఇతర కీలక విభాగాలను సందర్శించారు. ఐసీసీసీపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. వారికి సీపీ ప్రత్యేకంగా మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు సునీతారెడ్డి, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ అభివృద్ధిలో భాగస్వామ్యులవుదాం



- మేయర్ సామల బుచ్చిరెడ్డి
- 3వ డివిజన్‌లో భూగర్భ డ్రయినేజీ ప్రారంభం

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ అభివృద్ధిలో భాగస్వామ్యులవుదామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ నగర పాలక సంస్థ 3వ డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో రూ.8లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను సామల బుచ్చిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌ను రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలబడతానన్నారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డివిజన్‌లోని పనులను విడుత వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మేయర్, కార్పొరేటర్‌కు ఆర్టీసీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-అప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, కాలనీ ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, కోశాధికారి సామల అంజయ్య, ఉపాధ్యక్షులు గుండా ప్రభాకర్, నాగార్జునరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, కుమార స్వామి, ఆర్టీసీ కాలనీ గౌరవ అధ్యక్షులు జి.జి.శ్రీనివాస రావు, సాంస్కృతిక కార్యదర్శులు శోభన్ రెడ్డి, రమేష్, సంయుక్త కార్యదర్శులు కళావతి, లలిత, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే బీఆర్ఎస్ ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. శుక్రవారం మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కార్పొరేటర్లు తో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులేదని సూచించారు. అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అధికారులకు ఆదేశించారు. దేశానికి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలన్నారు. కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి అమలు తీరు సీఎం కేసీఆర్ సంకల్పంతో ముందుకు రావాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సాతః కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు న్యాయవ్యవస్థ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




నవతెలంగాణ-మీర్ పేట్

దేశ న్యాయ వ్యవస్థ, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ శ్రీదేవి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లెలగూడలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో న్యాయవ్యవస్థ, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ కు అలవాటుపడి చెడు వ్యసనాలకు లోనై బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించి నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బంగారు భవిష్యత్తుతో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన బాలలు జైల్లోకి వెళ్లకుండా పాఠశాల స్థాయి నుండి న్యాయవ్యవస్థ, భారత దేశ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ చైల్డ్ వేల్ఫేర్ చైర్మన్ శ్యామల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ప్యారాలిగల్ వాలేంటర్లు, కోర్టు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సరూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ హరిపురి అసోసియేషన్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంకు అరవింద శర్మ తో పాటు రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ అయ్యాచితం శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ లు సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిసబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో చాలా చోట్ల ఏర్పాటు చేసిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందత్వ రహిత తెలంగాణ కోసమే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎంఎ.సాజిద్, గొడుగు శ్రీనివాస్, నేలకొండ శ్రీనివాసరెడ్డి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, దుబ్బాక శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, ఎల్లన్న, వెంకటేష్ గౌడ్, జగన్, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళా రెడ్డి, అనురాధ పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు ఆటల్లోనూ ముందుండాలి

నవతెలంగాణ-ఘట్కేసర్



విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోనూ ముందుండి తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ 8వ వార్డు కొండాపూర్ లోని పుడమి స్కూల్ లో ఏర్పాటు చేసిన ఖేల్ ఉత్సవ్-2023 లో చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతో పాటు తాము ఎంచుకున్న ఆటలో నైపుణ్యం పెంచుకుని సత్తాచాటాలన్నారు. యువ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఉన్నారనీ, వారిలోని నైపుణ్యాలను ప్రోత్సహించడం కోసం మున్సిపల్ పాలక వర్గం ఎల్లపుడూ తోడుగా ఉంటుందన్నారు. యువకులు క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం క్రీడా మైదానంలో టాస్ వేసి విద్యార్థులతో కలిసి వాలీ బాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ హేమలత గోపాల్ రెడ్డి, ఎస్సై విజయ్‌కృష్ణ, స్కూల్ డైరెక్టర్ భాస్కర్, ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-హస్తినాపురం

బీఎస్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డితోనే సాధ్యమని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్.ఎఫ్ కాలనీ లో గతంలో 14/ఈ నుండి18/%జు% వరకు డ్రయినేజీ పైప్ లైన్ నిర్మించి మట్టితో పూడ్చారు. ఎమ్మెల్యే సహకారంతో డ్రయినేజీ లైన్ పై ఉన్న మట్టిని తొలగించి వాటి స్థానంలో శాశ్వతంగా దృఢంగా ఉండే విధంగా సీసీ లను నిర్మించి కాలనీ వాసులకు అందుబాటులో ఉండేలా అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారని వారు తెలిపారు. జలమండలి జీఎం వినోద్, డి.జి.ఎం రాజ్ గోపాల్ సమక్షంలో కాంట్రాక్టర్ సిబ్బంది పనులు చేపట్టారనీ, పాదచారులు ఇబ్బందులను పరిష్కరిస్తుందుకు ఎమ్మెల్యేకి జలమండలి అధికారులకు కాలనీ అసోసియేషన్ తరపున రాంబాబు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అవినాష్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో పలుచోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తూ.. రకరకాల కోచింగ్ పేరుతో రూ.లక్షలు వసూలు చేయడంతో పాటు కాలేజీ ఫీజు మొత్తం చెల్లించని వారికి టీసీలు ఇస్తూ విద్యార్థులను వేధిస్తూ వారి ప్రాణలతో ఆటలాడుకుంటున్న అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ కాలేజ్‌పైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం.డి జావీద్ ఒక ప్రకటనలో డిమాండ్ గుర్తింపు లేకుండా నడుస్తున్న కాలేజీలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనుమతులు లేని వాటి వివరాలు ఇస్తామనీ, వాటిపై చర్యలు తీసుకుని మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాల ఎదుట ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల పభంజనం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నాలెడ్జ్ అసెస్మెంట్ ఒలంపియాడ్ లెవెల్ 2 పరీక్ష (క్యాట్)ఫలితాలలో చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఏజీఎం శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల క్యాంపస్‌లో ఫలితాల వివరాలను శుక్రవారం వెల్లడించారు. మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు ఎంపికయ్యారని వీరిలో ప్రతిభగలపరిచిన విద్యా ర్థులకు 43 మెడళ్లతో పాటు రూ. 7 వేల నగదు పారితోషికం, మెరిట్ సర్టిఫికెట్‌లు సాధించారని చెప్పారు.అనంతరం విద్యార్థులను అధ్యాపక బృందంతో కలిసి అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని వారిని ఆశీర్వదించారు. ఆర్.ఐ. పద్మజ, ప్రిన్సిపాల్ బోయపాటి భార్గవి, జోనల్ కోఆర్డినేటర్ మురళీకష్ణ, డీన్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ సుమ, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నిర్మాణ పనులను పరిశీలించిన శంభీపూర్ క్రిష్ణ




నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ మల్లంపేట్ 26వ వార్డులో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ నిర్మాణ పనులను కాలనీ సభ్యులతో కలిసి శుక్ర వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదాసు వెంకటేష్ , పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, ప్రేమ కుమార్, మల్లేష్, రవి, రమేష్, విజయ్, హరీష్, స్థానికులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

ఓయూ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో గందరగోళం

- కనీస అర్హత మార్కులపై అయోమయం
- 479సీట్లకు 1508 మంది క్వాలీఫై
- భర్తీ ప్రక్రియపై మండిపడుతున్న విద్యార్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో / ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష గందరగోళానికి దారితీసింది. ఎన్నడూలేనివిధంగా ప్రవేశపరీక్ష నిర్వహణ, కనీస అర్హత మార్కులను నిర్ణయించడంపై విద్యార్థులు మండిపడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇంతకుముందు క్వాలీఫై పరీక్ష మాత్రమే ఉండేదని, ఈ సారి మాత్రం ప్రవేశపరీక్ష పేరుతో అన్యాయం చేస్తున్నారని ఆశావాహులు వాపోతున్నారు.


70మార్కులకు..

పది ఫ్యాకల్టీల్లోని 47 అంశాలకుగాను 70మార్కులతో పరీక్ష నిర్వహించారు. దీనిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 32 మార్కులు, ఓసీలకు 35మార్కులను కనీస అర్హత మార్కులుగా నిర్ణయించారు. అయితే కాకతీయ యూనివర్సిటీలో మాత్రం 100 మార్కులకు పరీక్ష నిర్వహించి ఓసీలకు 40, బీసీలకు 35, ఎస్సీ, ఎస్టీలు పరీక్షకు హాజరును మాత్రమే కనీస అర్హతగా నిర్ణయించారు. ఓయూలో మాత్రం మొత్తం 70 మార్కులకుగాను అర్హత మార్కులను 50శాతం పెట్టడంపై విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

479సీట్లకు..

ఓయూలో ఆర్ట్స్, ఓరియంటల్ లాంగ్వేజస్, కామర్స్, ఎడ్యూకేషన్, న్యాయశాస్త్రం, సైన్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఇన్‌ఫార్మాటిక్స్ విభాగాల్లో 47అంశాలకు సంబంధించి 479 పీహెచ్‌డీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం 9775 మంది దరఖాస్తు చేసుకుని 6656 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. వీరిలో 1508 మంది అర్హత సాధించారు. అయితే నెట్, సెట్‌లకు అర్హత సాధించిన విద్యార్థులు చాలా మంది ఓయూ పీహెచ్‌డీ ప్రవేశపరీక్షలో అర్హత సాధించలేదు. దీంతోపాటు లింగ్విస్టిక్‌లో ఆరు సీట్లు ఉంటే నలుగురు, రసాయన శాస్త్రంలో 37 సీట్లు ఉంటే 26 మంది మాత్రమే అర్హత సాధించారు. ఈ రెండు అంశాల్లో కనీస అర్హత మార్కుల తర్వాత వచ్చిన వారికి అవకాశమివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. దీంతో పాటు ఓసీలకు 25, బీసీలకు 20 మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు ఏలాంటి మార్కులేకుండానే క్వాలీఫై చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.


పేద విద్యార్థులు పరిశోధన విద్యకు దూరం



ఓయూ పీహెచ్‌డీ పరీక్షల్లో పేద విద్యార్థులకు అన్యాయం. కొన్ని శాఖలలో ఉన్న ఖాళీల కంటే తక్కువ విద్యార్థులు అర్హత సాధించారు. వాటిల్లో అర్హత మార్కుల తర్వాత మార్కులు వచ్చినటువంటి విద్యార్థులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ వారికి సీటును కేటాయించాలి.

– బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి దశరథ్

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం



ఓయూ పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారు. చాలా డిపార్ట్‌మెంట్లలో ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు యూనివర్సిటీ పెట్టిన అర్హత మార్కులు రాకపోవడం వల్ల నష్టపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఏలాంటి అర్హత మార్కు లు లేకుండా ఇంటర్వ్యూకి పిలవాలి. ఓసీ విద్యార్థులకు 25 మార్కు లుగా, బీసీలకు 20 మార్కులు పెట్టాలి. ఇంటర్వ్యూకి పిలిచి నెట్, సెట్, పీజీ, డిగ్రీ మార్కుల శాతం ఆధారంగా, రీసర్చ్ పేపర్స్‌లకు మార్కులు కేటాయిస్తూ ఇంటర్వ్యూలు నిర్వహించి సీట్లను కేటాయించాలి.

-గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించాలి



దేశంలో ఏ యూనివర్సిటీలో లేని పీహెచ్‌డీకి ఎంట్రెన్స్ టెస్ట్ ఓయూ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నాం. వెంటనే అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ఖాళీలను పెంచి అర్హత మార్కులు లేకుండా వచ్చిన మార్కులలో మెరిట్ ఆధారంగా పీహెచ్‌డీ సీట్లు కేటాయించాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

– తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు చందు

ప్రమాదవశాత్తు జారి పడి హెడ్ కానిస్టేబుల్ మృతి..!



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రమాదవశాత్తు బాత్రూంలో కాలు జారిపడి బలమైన గాయమై హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. జగద్గిరి గుట్ట సీఐ.పీ. సైదులు తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలు జిల్లాకు చెందిన శ్రీమన్నారాయణ హెచ్‌సీ నెంబరు(2961)పోలీసు శాఖలో గత కొన్నేండ్ల క్రితం చేరాడు. గత రెండేండ్ల నుంచి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎల్లమ్మబండ సమీపంలోని విజయనగర్ కాలనీలో కుటుంబంతో నివసిస్తున్నాడు. ఇదిలా ఉండగా గురువారం అర్ధరాత్రి 1.30 సమయంలో వాష్ రూమ్ కని బాత్ రూమ్ వెళ్లాడు. అనంతరం అతను బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తలుపు తీసి చూసే సరికి కింద పడి ఉన్నాడు. వెంటనే ఆయనను కూకట్‌పల్లిలోని రాందేవ్ ఆస్పత్రికి తరలించగా ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకొని ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, తోటి పోలీసు సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండేవాడని ఆయనతో ఉన్న అనుభూతులను పంచుకుంటూ ఆవేదన వ్యక్తపరిచారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీమన్నారాయణ ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెంది ఉంటాడని. భావిస్తున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

భౌతికకాయానికి నివాళులర్పించిన సీపీఐ నేతలు

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న శ్రీమన్నారాయణ అందరితోనూ ఫ్రెండ్లీ పోలీసింగ్ చేస్తూ కలగొలుపుగా ఉండేవాడని సీపీఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి. ఈ. ఉమా మహేష్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. ఏసు రత్నంలు అన్నారు. శ్రీమన్నారాయణ పార్థివదేహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి సీపీఐ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేసే వారని, స్టేషన్‌కు వచ్చిన పేదల సమస్యల పరిష్కారం కోసం సహాయం చేసేవారన్నారు. అలాంటివారు ఇంత తొందరగా మరణించడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఉజ్జిని హరినాథ్, చర్లపల్లి రాములు, వంగాల శ్రీనివాస్, జర్నలిస్ట్ నాయకులు యాకయ్య పాల్గొన్నారు.



పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

- రాచకొండ కమిషనర్ డియస్ చౌహాన్
- భద్రత, ఎక్స్‌గ్రేషియా చెక్కుల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. బాధిత పోలీసు కుటుంబాలకు తొందరగా పెన్షన్, ఉద్యోగం వచ్చే విధంగా చూడాలని సీపీ ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తూ మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు శుక్రవారం సీపీ రాచకొండ భద్రత, ఎక్స్‌గ్రేషియా చెక్కులను శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరించి తానున్నానని భరోసాను కల్పించారు.

బాధిత పోలీస్ కుటుంబాలకు చెక్కుల అందజేత

షీటీమ్‌లో ఎస్ఐగా పనిచేస్తూ కొద్ది రోజుల క్రితం మృతి చెందిన బాల మల్లేష్ భార్య రజినికు భద్రత నుంచి రూ. 15,96,640, రూ. 69,800 కార్పస్ ఫండ్ కింద చెక్కులను సీపీ అందజేశారు. మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ మృతి చెందిన టీ. రాజు తల్లి చంపాకు రూ. 3,96,640 చెక్కును, సీసీఎస్ మల్కాజిగిరిలో పని చేస్తూ మృతి చెందిన ఎం.శ్రీనివాస్ గౌడ్ భార్య జ్యోతి రూ. 1,77,425 చెక్కుతోపాటు కొడుకు అఖిలేష్ పేరు మీద లక్ష, కూతురు అంజలి పేరు మీద లక్ష రూపాయల చెక్కులను సీపీ చేతుల మీదుగా వారి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ నర్మద, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రా రెడ్డి, ఎస్‌బీ ఏసీపీ జావేద్, పోలీసు అధికారుల సంఘం సభ్యులు కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక భార్యాభర్తలు ఆత్మహత్య..

- జగద్గిరిగుట్టలో ఘటన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆర్థిక ఇబ్బందులు తాళలేక భార్యాభర్తలు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కర్నూలు జిల్లా మారం దొడ్డి గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మాచారి (28) గత పది సంవత్సరాల క్రితం బతుకుదెరువు నిమిత్తం నగరంలోని జగద్గిరిగుట్ట హనుమాన్ నగర్‌కు వచ్చి స్థిరపడి కులవృత్తైన వడ్రంగి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇదిలా ఉండగా అతనికి గత మూడు సంవత్సరాల క్రితం అదే ప్రాంతానికి చెందిన మౌనిక (20)తో వివాహం జరిగింది. కాగా వారికి ఇంత వరకు సంతానం కలగకపోవడంతో మనస్థాపం చెందేవారు. దీనికి తోడుగా గత రెండు నెలలుగా పని లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర మనోవేదనకు గురైన భార్య భర్తలు. వారి ఇంట్లోనే గురువారం అర్ధరాత్రి వేరు వేరు రూముల్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉదయం 10 గంటల వరకు తలుపు తీయకపోవడంతో పరిసర ప్రాంతాలవాసులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు . వారు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.



బాపూఘాట్ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 30న లంగర్ హౌజ్‌లోని బాపూఘాట్‌కు గవర్నర్, ముఖ్యమంత్రితో సహా పలువురు ప్రముఖులు విచ్చేసి మహాత్మునికి నివాళులర్పిస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో గాంధీ వర్ధంతి ఏర్పాట్లపై పర్యాటక, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, ఆర్ అండ్‌బీ, హార్టికల్చర్, విద్యా , సమాచార , ఫైర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఆర్డీవోలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాపూఘాట్ లోపల, బాపూజీ సమాధి, ప్రార్థన మందిరం, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, టాయిలెట్లను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. అదేవిధంగా తాగునీటిని సమృద్ధిగా ఏర్పాటు చేయాలని, పోలీసు అధికారులతో సంప్రదించి బ్యారికేడింగ్, మైక్ సిస్టం ఏర్పాటు చేయాల్సిందిగా సమాచార శాఖాధికారులకు ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని టీఎస్పీడీపీఎల్ ఆయా అధికారులను ఆదేశించారు. అధికారులందరూ ప్రణాళికబద్ధంగా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. తొలుత శాఖల వారీగా సమీక్షించి ఆయా శాఖలు చేపట్టే పనులను సకాలంలో పూర్తిచేయాలని ఆయన సూచించారు. డీఎంఅండ్‌హెచ్‌వో పీవో సుధా మాధవి, విద్యుత్తు శాఖ అధికారి శ్రీనివాస రావు, ఆర్‌అండ్‌బీ అధికారి ఏఈఈ లక్ష్మి నారాయణ, ఏసీపీ విక్రమ్ దేవ్, వాటర్ వర్క్స్ అధికారి రాంబాబు, జీహెచ్ఎంసీ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్తు శాఖ డిప్యూటీ ఈఈ కమలేష్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి రాధాకృష్ణ , గొల్కొండ తహసీల్దారు హసీన, సమాచార శాఖ అధికారులు అనంతం, అరుంధతి, ఫైర్ వర్క్స్ అధికారి దత్తు, డిప్యూటీ ఎడ్యూకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని కేటీఆర్ కాలనీ రోడ్ నెంబర్ 1 లో కొత్తగా నిర్మితమవుతున్న పార్క్ నందు ఓపెన్ జిమ్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక 11 వార్డు కార్పొరేటర్ వాకలపూడి రవి కిరణ్ హాజరై బీఆర్ఎస్ నిజాంపేట అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కేటీఆర్ కాలనీ అధ్యక్షులు రామకష్ణలతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బీసీ సెల్ కార్యదర్శి శేషగిరి, బీఆర్ఎస్ యువ నాయకులు సుధీర్ వర్మ, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జంట సర్కిళ్లలో సీసీ రోడ్లకు మంజూరైన రూ. 10.50 కోట్లతో పనులు సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశించారు. ఐడీపీఎల్ జంక్షన్, సుచిత్ర జంక్షన్, కుత్బుల్లాపూర్ జంక్షన్, కృష్ణ కుంజ్ జంక్షన్, షాపూర్ నగర్ జంక్షన్ సూరారం జంక్షన్ ల అభివృద్ధి పనులు, జంట సర్కిళ్ల పరిధిలోని సీసీ రోడ్ల అభివృద్ధిపై శుక్రవారం ఎమ్మెల్యే.. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ రహిత రహదారులుగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు చేపడుతున్న జంక్షన్ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగి సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ జంట సర్కిళ్ల పరిధిలోని 8 డివిజన్లలో సీసీ రోడ్లకు నూతనంగా మంజూరైన రూ.10.50 కోట్ల నిధులతో పనులు వేగంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాజులరామారం కేసర్ నగర్ హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడకు మంజూరైన రూ.2 కోట్లతో పనులు వేగంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు వెడల్పు పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈలు కష్ణ చైతన్య, గోవర్ధన్, డిఈఈ లు రూపాదేవి , పాపమ్మ, భాను చందర్, ఏఈలు సంపత్ సురేందర్ నాయక్, మల్లారెడ్డి కన్సల్టెంట్ పూజిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

'కంటి వెలుగు'ను ప్రజలు ఉపయోగించుకోవాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కంటి వెలుగు శిబిరం పరిశీలన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ లో గల రాజీవ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కంటి వెలుగు కార్యక్రమం 100 రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి, అవసరమైతే ఆపరేషన్, కండ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్, వీరారెడ్డి, రియాజ్, రమేష్, జ్ఞానేశ్వర్, హమీద్, సలావుద్దీన్, మల్లేష్, చాన్ బాయ్,అబ్దుల్ రజిక్, అశు, యోగి రాజ్, మాధవాచారి, సత్తమ్మ, క్షమాఎయిర్టెల్ ఆంటీ స్వరూప, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల పరిశీలన



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్‌లో చేపడుతున్న ఎస్ ఎన్ డీపీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను శుక్రవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి మెడికల్ ఆఫీసర్ అజీజ్ ఖాసీం, శానిటేషన్ ఇన్‌చార్జి వినోద్ తో కలిసి పర్యవేక్షించారు.



ఉచిత కంటి వైద్యాన్ని సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీలో గాగిల్లాపూర్ వార్డు ఆఫీసు నందు జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కే. సత్యానారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వార్డులో మూడు రోజుల పాటు, 28 వార్డులలో వంద రోజులు పాటు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున కంటి సమస్యలతో ఇబ్బందిపడుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రాలలో ప్రతీరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామని, సంబంధిత వైద్య సిబ్బంది పరీక్షలు చేస్తారని తెలిపారు. కమిషనర్, రెవిన్యూ ఆఫీసర్ బి. శ్రీహరి రాజు, మునిసిపల్ సిబ్బంది, ఆరోగ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీని కలిసిన ప్రజలు

నవతెలంగాణ-దుండిగల్

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శుక్రవారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిసి శుభాకార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ 4
మల్కాజిగిరి
శనివారం 21 జనవరి 2023

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడ్‌మెట్ వాజ్‌పేయ్ నగర్‌కు చెందిన ఎల్లయ్య భార్య 85 ఏండ్ల రాగుల జానకమ్మ ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తన తల్లి తమ ఇంటి సమీపంలోని చర్చికి వెళ్లి తిరిగి వచ్చేదని, కానీ ఈసారి రాలేదని ఆమె కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆమె ఆచూకి కోసం తన సాధ్యమైన అన్ని ప్రదేశాలు, పరిసరాలను వెతికినా ఫలితం లేదని తెలిపారు. తప్పిపోయిన మహిళ వివరాలు ఇలా ఉన్నాయి. రాగుల జానకమ్మ ,ఎత్తు: 5.2 అడుగులు, నలుపు రంగులో ఉంటుందని, తెలుగు మాట్లాడుతుందని, బ్రౌన్ కలర్ చీర ధరించిందని తెలిపారు. నేరేడ్ మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

కార్పొరేటర్, మాజీ మేయర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు కనక రాజ్ గౌడ్ శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ నగర మాజీ మేయర్ రామ్మోహన్‌ను, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కనక రాజ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.

మురుగుతో... ఆరోగ్యం కనుమరుగు..

- జవహర్‌నగర్‌లో ప్రధాన రహదారి పక్కనే...
- పందులకు ఆవాసంగా మురుగునీరు
- పక్కనే పాఠశాల.. పట్టించుకోకుంటే విద్యార్థులు అనారోగ్యంపాలు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్ నోబెల్ స్కూల్ ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే మురుగు నీరు నీటి చిన్నపాటి నదిని తలపిస్తుంది. మురుగు నీరు అలాగే నిల్వడంతో ఆ దుర్వాసన వాహనదారులు భరించలేకపోతున్నారు. అలాగే మురుగు నీరు పందులకు ఆవాసంగా మారడంతో దోమలు ఎక్కువై కాలనీవాసులు, పాఠశాల విద్యార్థులు అనారోగ్యానికి గురైయ్యే అవకాశాలు లేకపోలేదు...

వాహనాదారులు ముక్కు మూయాల్సిందే...

ప్రతి రోజు వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ప్రయాణీకులు నోబెల్ స్కూల్ వరకు రాగానే ముక్కును మూసుకోవాల్సి వెళ్లాల్సిందే. పందులు మురుగు నీటిలో విలయతాండవం చేస్తుండంతో దోమలు, ఈగలతో మరింత విషమయంగా నీరు తయారైంది. దోమలు కుట్టినాయంటే డెంగ్యు రావటం ఖాయమని వాహనదారులు వాపోతున్నారు. అలాగే ఆ వాసనను భరించలేకపోతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలవకర్గం సభ్యులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పాఠశాల ముందే మురుగు నీరు.. సమస్యను గుర్తించాం

ప్రధాన రహదారిపై మురుగు సమస్యను గుర్తించాం. శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతాం. సమస్యలు లేని కార్పొరేషన్ కోసం నిరంతరంగా పనిచేస్తు న్నాం. ఇప్పటికే డివిజన్లలో పర్యటించాను. సమస్యల తీవ్రతను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం.
- కమిషనర్ రామలింగం. జవహర్ నగర్ కార్పొరేషన్

ఓ ప్రయివేటు పాఠశాల ముందే మురుగు నీరు నిలుస్తుండటంతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిసింది. సుమారు వందల సంఖ్యలో స్కూలుకు వచ్చే చిన్నారులు... నిత్యం దుర్వాసను భరిస్తూనే పాఠశాలకు వెళ్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అరోగ్యంగా పాఠాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు మురుగు వాసనతో ఇబ్బంది పడుతున్నారు.

కాలనీలలో సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఆయన నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ సీబీఎన్ కాలనీలో (వాంబే గృహాలను) స్థానిక కార్పొరేటర్ మినా ఉపేందర్ రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్థానికులు తన దష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రయినేజీ, మంచినీరు, విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అనంతరం యాప్రాల్ పరిధిలోని మెహర్ బాబా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు తమ కాల నీలో రోడ్లు డ్రయినేజీ, మంజీరా వాటర్ పైప్‌లైన్, విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు కృష్ణ మూర్తి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, ఉదయ్ కుమార్,భాగ్యవతి,కష్ణ రెడ్డి లు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సునీల్ కుమార్,డీఈ మహేష్,ఏఈ సజన, నాయకులు పిట్టల శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి,ఎస్ మహత్య వర్ధన్, ఎస్ ఆర్ ప్రసాద్,చిత్ర గోకుల్, జీఎస్ వీ సతీష్ కుమార్, చెన్నరెడ్డి, మహేష్,శివా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- కార్పొరేటర్ నవీన్ కుమార్



నవతెలంగాణ-జవహర్‌నగర్

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కార్పొ రేటర్ జమల్పూర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 25వ డివిజన్ పాత బస్తి కాలనీలో రూ.5 లక్షలతో అంతర్గత డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో జవహర్‌నగర్ అభివృద్ధికి దూరంగా ఉండేదని మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ అంతటా సీసీ రోడ్లు, డ్రయినేజీలతో కొత్త పుంతలు తొక్కుతుందని అన్నారు. జవహర్‌నగర్ మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు లారీ కష్ణ, సీనియర్ నాయకులు ఐలయ్య, షాగా నర్సింహ, కృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ కంట్రోల్ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుకు అధ్యక్షుడు ముజీబ్ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లా టి.బి. కంట్రోల్ అధికారిని డాక్టర్ కల్పనా కాంటే మీద చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులతో కలిసి ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ డాక్టర్ కల్పనా కాంటే తోటి ఉద్యోగులను ఇబ్బందులు పెడుతున్నారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్, జీపీఎఫ్ క్లెయిమ్స్ ఇతర లీవ్స్ మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని హెల్త్ డైరెక్టర్‌ను ముజీబ్ ప్రత్యేకంగా కోరగా.. చర్యలు తీసుకుంటానని హామీచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, మురళీ రాజ్, ఖాలేద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, ముకీమ్ ఖురేషి, శ్రీధర్, శివ కుమార్, జగన్ కుమార్, రామరాజు, ఈఎన్‌టీ రాజు, సిరాజ్, గణేష్, షకీల్ అహ్మద్‌తో పాటు వందమంది ఉద్యోగులు పాల్గొన్నారు.

వెంకటాపురం బ్రిడ్జి నాలా వద్ద రోడ్డు పూర్తి చేయాలి

- కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వెస్ట్ వెంకటాపురం బ్రిడ్జి నాలా వద్ద రోడ్డు పూర్తి చేయాలని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఏ- బ్లాక్ మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరి ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ నాగమణి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... వెంకటాపురం బ్రిడ్జి నాల దగ్గర గత ఆరు నెలల నుంచి రోడ్డు పూర్తి చేయనందు వల్ల అనేక మంది బాటసారులు, టూవీలర్ మీద వెళ్లే వాహనదారులు స్కిడ్ అయి కింద పడిపోయి గాయాల పాలవుతున్నారని.. తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఇ ను ఆదేశించారు. అప్పటికప్పుడే డస్ట్ అక్కడ వేయడానికి పంపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ఇరు పక్కలా సీసీ రోడ్లు కూడా వేసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఏ- బ్లాక్ మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరి, ఏ- బ్లాక్ అధ్యక్ష కార్యదర్శులు యస్.అశోక్ రెడ్డి,సి యల్ యాదగిరి,శివ శంకర్,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

క్యూబా సంఘీభావ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మల్కాజిగిరి

విప్లవ వీరుడు చేగువేరా కూతురు, మనవరాలు హైదరాబాదుకు రానున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 22న రవీంద్రభారతిలో జరుగు క్యూబా సంఘీభావ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి కపాసాగర్ మేధావి వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా క్యూబా చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావులు, మహిళలు, పార్టీశ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులే

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్

నవతెలంగాణ-జవహర్‌నగర్



ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేదిలేదని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ అన్నారు. కార్పొరేషన్‌లోని సర్వే818లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను శుక్రవారం పోలీస్ ప్రోటక్షన్‌తో కట్టడి చేసి కూల్చివేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని భూములు పూర్తిగా సర్కారువేనని, ఎలాంటి అక్రమాలు చేసినా వారిని వదలబోమని హెచ్చరించారు. ఇప్పటికే సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకపై నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు.శుక్రవారం గౌతమనగర్ డివిజన్ లోని మధుసూదన్నగర్,మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్ లో కంటి వెలుగు కార్యక్రమని కార్పొరేటర్ సునీత రాము యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత టీఆరస్ ప్రభుతానికి దక్కుత్తుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ దృష్టి లోపాలను సరిచేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసి రాజు, ప్రాజెక్టు అధికారి మల్లికార్జున్, నాయకులు రాము యాదవ్, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, MAHESHWARAM, RANGA REDDY DIST AT. MAHESHWARAM
I.A.NO. 513 OF 2022
IN
O.S. NO 138 OF 2022

Between:
G. RAJENDER REDDY & OTHERS ...PLAINTIFFS.
AND
M/S D.V.S. VARMA ESTATES P.Vt. L.ted. Rep by Its M.D. D.V.S. VARMA RAJU ...DEFEDANT

To
M/s D.V.S. VARMA ESTATES Pvt. L. ted, Rep by Its M.D. D.V.S. VARMA RAJU S/o DE.J.J. RAJU,Aged about 51 years, Occu: Business,R/o Plot No.4, Chandragiri Colony, Thirumalagiri,Secendrabad.

Please take Notice that, the above named Petitioners/Plaintiffs have filed the above suit for **Perpetual Injunction** of the Suit Schedule Properties A to E against you and the above Suit and also filed Interlocutry Application for Ad-interim Injuction and same is posted to **24-01-2023** at 10-30 AM before the Hon'ble Junior Civil Judge, Mahes waram, Ranga Reddy Dist for your appearance. You may appear on the above mentioned date and time before the above mentioned Hon'ble Court cither in person or through your Counsel.Otherwise the matter will be decided in your absence in accordance with the law.

A SCHEDULE OF PROPERTY
All that the Agricultural land of Plaintiff No.1 admeasuring Ac. 00-24 Gts in Sy No.317, situated at Kandukur village & Mandal, Ranga Reddy Dist bounded by: North Land of D.V.S. Varma Estates. South : Land of Plaintiffs No. 2 & 3. East:Land of G. Rajender Reddy (Plaintiff No 1) in Sy No. 316, West : Land of Plaintiff No.1 in Sy No.317 Part.

B- SCHEDULE OF PROPERTY
All that the Agricultural land of Plaintiff No.1 admeasuring Ac. 00-14 Gts in Sy No.317, situated at Kandukur village & Mandal, Ranga Reddy Dist bounded by: North: D.V.S. Varma Estates. South:Land of C. Mamatha (Plaintiff No.2 herein), East:Land of G. Raajender Reddy in Sy No. 317 Part West:Land of D.V.S. Varma Estates.

C- SCHEDULE OF PROPETY
All that the Agricultural land of Plaintiff No.2 admeasuring Ac. 00-18 Gts in Sy No.317, situated at Kandukur village & Mandal, Ranga Reddy Dist bounded by North:G. Rajender Reddy,South:Land of G. Praveena, East; Land of J. Jagan Mohan Reddy (Plaintiff No 4 herein) West:Land of K Srilatha

D- SCHEDULE OF PROPERTY
All that the Agricultural land admeasuring Ac. 00-30 Gts in Sy No.317, situated at Kandukur village & Mandal, Ranga Reddy Dist bounded by:North:Neighbors Land. South:Land of G. Praveena,East:Land of C Mamatha.West:Land of G. Praveena,

E SCHEDULE OF PROPERTY
All that the Agricultural land admeasuring Ac. 00-12 Gts in Sy No.317, situated at Kandukur village & Mandal, Ranga Reddy Dist bounded by:North:Land of G. Rajender Reddy.South:Land of G. Praveena,East:Land of J. Jagan Mohan Reddy in Sy No. 316 Part.West:Land of C Mamatha.

(By order of the court)
M. RAVI KUMAR
ADVOCATE
Mobile No. 9440140870
Plot No. 82&83, Road No.1,
Sri Venkateshwara Colony,
Hasthinapura,Central, R.R.Dist

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT : MALKAJGIRI
O.S.NO. 20 OF 2023

Between:
Kalpana Ramesh and others ....Plaintiffs
AND
The Tahsildar, Malkajgiri and others ......Defendants

To,
All Concerned.

Please take notice that the Plaintiff herein filed the above suit for declaration of legal heirs, to declare them as the legal heirs of Late. Govindarajulu Ramesh before the Hon'ble I Addl. Junior Civil Judge. Medchal-Malkajgiri District, at Malkajgin for the suit scheduled property of the deceased 50% undivided share of the suit scheduled property of the deceased Northern portion of the Residential House bearing H.No.35-77/7/1 on part of plot No. 130. admeasuring 122 Sq.yds with a plinth area of 2,000 Sff., of RCC Roof. (Ground Floor:1,000 Sff. & First Floor: 1,000 Sft..) under Survey Nos. 228/1, 221/1 & 236 situated at Balaji Nagar, Brundavan Colony. Ramakrishna Puram, under GHMC Malkajgiri Circle, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, and bounded by: NORTH: Plot No.131., SOUTH: Southern Portion Part of Plot No.130.. EAST: 30' wide Road., WEST: Plot No.93

20, Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 24/02/2023 at 10.30 A.M through counsel or in person failing which the matter will decided on merits.

//By Order of the Court//
KOTA RAMCHANDRA REDDY
Advocate.
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar.
Moula-Ali, Hyderabad -40.
Cell No. 9849325055.

IN THE COURT OF THE HON BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.NO.553 OF 2021

BETWEEN:
RAMIDI PRIYANKA ... PLAINTIFF
AND
RAMIDI JANGA REDDY AND OTHERS ... DEFENDANTS

To,
D2.V DIVYA LATHA,W/o. V.Naveen Reddy, D/o. R.Janga Reddy,R/o. H.No. 1-25, Godumakunta, Keesara Mandal, Medchal-Malkajgir Dist-501301,
D6. SUNNAM CHALAMAIAH, S/o. S.Vekataiah, R/o. 3-77,Vikkiralapeta, Kandukuru Mandal, Prakasham District, A.P,
D7. EMMADYASHETTT JAYANTH CHANDRA KUMAR,S/o. E. Kishan Kumar, R/o. Plot No. 312 &313,Flat No. 102, Road No. 6, Moosapet, Anjaneya Nagar X Road, Balanagar, Sanathnagar, Medchal-Malkajgiri District.,
D8.Smt. NITTALA SWAPNA,W/o. N.Laxmi Prabhakar Rao,R/o. H.No. 32-80/17, Plot No. 77,Sy.No. 123, 9 th Avenue, Sainik Nagar, Extension, Behind Seshachalam Textiles, Tirumalagiri, Hyderabad -500 056.
D10. UPPUTURI RAMANAYYA,S/o. U.Venkateshwarlu, R/o. H.No. 13-1/25,Sai Puri Colony, Malkajgiri, Hyderabad.
D 11. KOTHAPALLY ROSHAIAH,S/o. Venkata Subhaiah, R/o. 1-1-29/2/65/1,Plot No. 65, Maruthi Nagar, Jai Javan Colony, Kapra, Secunderabad.
D12. PEDDA NARAYANA SWAMY DASARI,S/o. Balaiah, R/o. 9-201, Plot No. 51 P,Venkatadri Nagar,Nagaram (V), Keesara, (M), Medchal-Malkajgiri(DT).,
D13. SAINAPURAM VINOTHNA, D/o. Sainapuram Laxma Reddy, R/o. H.No. 10-27/6,Mosra, Nizamabad -503 206.,
D14. SAINAPURAM LAXMA REDDY,S/o. Sainapuram Potha Reddy,R/o. H.No. 10-27/6, Mosra,Nizamabad -503 206,
D15. BOTLA KOTESHWARA RAO YADAV,S/o. China Nageshwara Rao, R/o. Plot No. 37,Siddartha Nagar Colony, Dammaiguda (v),Keesara (M), Medchal –Malkajgiri (Dt).,
D17. MOHAMMAD QAMERUDDIN KHAN,S/o. MD. Yousf Khan, R/o. Plot No. 17,Haridaspally Road, Darga Ahammedgudda Village, Keesara Mandal, Medchal –Malkajgiri District.
D19. BATTU SRINIVAS,S/o. B.Mallesh, R/o. H.No. 30-801,Shiva Nagar, Kanaji Guda,Alwal, Hyderabad.,
D20. MARAPAREDDY PAVAN KUMAR, S/o. Late. M. Vasudeva Reddy, R/o. H.No. 15-145/22/1,Kondaram Nagar, Saroor nagar, Hyderabad 500 035,
D22. PARANANDI MADHAV RAO S/o. Parnandi, Venkata Surya Rao, R/o. H.No. 16-11-16,Prashanth Nagar, Malakpet, Amberpet,Sripuram Colony, Hyderabad -500 036.
D23. P SEETARATNAM W/o. P.Venkata Surya Rao, R/o. Plot No. 53/16-11-20/4/7/A,Sripuram Colony, Backside More Super Market,Malakpet, Hyderabad -036.,
D24. THANNEERU PARAMESHWARA RAO,S/o. T. Venkateshwarulu, R/o. H.No. 156/1,Sri Nagar, Vignan Public School,Sainikpuri, Malkajgiri, Medchal Malkajgiri,District.,
D25. LAXMI W/o. Late Ramdass, R/o. H.No. 8-3-148, Kummarguda, Second Bazar, Secunderabad, 500 025.
D27. GANGAVARAPU VENKATA RAO, S/o. G. Roshaiah, R/o. H.No. 2-36,Vikkiralapeta, Kandukuru Mandal, Prakasam District.
D28. SAMI VENKATA NAGRAJ KUMAR, S/o. S. Venkata Subba Rao, R/o. H.No. 12-5-34, Old Bank Bazar, Kandukur Village, & Mandal, Prakasam District.
D29. KUMARI SAMI ANUSHA,D/o. S. Venkata Subba Rao,R/o. H.No. 12-5-34,Old Bank Bazar, Kandukur Village, & Mandal,Prakasam District.
D30. MANDA BALAMANI,W/o. M. Pandurangam, R/o. H.no. 11-1-843,ChintaBavi, Chilkalguda, Secunderabad, 500 061.
D31. MANDA SATHISH S/o. M Pandurangam, R/o. H.No. 11-1-843, Chinta Bavi, Chilkalguda, Secunderabad -500 061.
D32. PALLAPU VASU S/o. P. Musalaiah, R/o. Plot No. 1/,Tirumalgherry, Vanitha Colony, Secunderabad -500 015.
D35. UPPUTURI VENKATA RAO S/o. U.Venkateshwarlu, R/o. H.No. 2-114, Mynampadu, Prakasam District.
D37. O MALATHI W/o. Maheshwar Rao, R/o. H.No. 44-382/2, Tirumala Nagar, Hyderabad.
D38. GULLAPANENI SINGAIAH S/o. G. Narsimham, R/o. Sakhavaram, Prakasham District.
D39. CH MATHANAMMA D/o.Ch. Venkateshwaralu , R/o. H.No. 29-1382/2, Kakatiya Nagar,Samatha Nagar, Malkajgiri, Hyderabad.
D40. GULLAPANENI SULOCHANA W/o. Singaiah, R/o. Sakhavaram,Prakasam District.
D41. MADAVA RAO S/o. Not known to the Plaintiff , General Secretary, NJR Colony, R/o. Cheeryal Village, Medchal-Malkajgiri District.
D42. KISHAN RAO S/o. Gopal Rao, NJR President, NJR Colony, Age about 66 years, Occ: Retd. Service, R/o. Cheeryal Village, Medchal- Malkajgiri District.
D43. THE SUB-REGISTRAR Keesara, O/o. The Sub-Registrar,Keesara, Medchal- Malkajgiri District.
D44. The DISTRICT COLLECTOR, Medchal-Malkajgiri District.
D45. THE REVENUE DIVISIONAL OFFICER Medchal- Malkajgiri Division.
D46.THE PANCHAYAT SECRETARY Gram Panchayat, Cheeryala,Keesara Mandal, Medchal –Malkajgiri District.

NOTICE

Please take notice that the Plaintiff herein had filed the Suit with O.S.No.553 OF 2021 against Defendants restraining them from interfering with the suit schedule property. The above Defendants who are arrayed as Defendant No.2, D6, D7, D8, D10, D11, D12, D13, D14, D15, D17,D19, D20, D22, D23, D24, D25, D27, D28, D29, D30, D31, D32, D33,D35, D37, D38, D39, D40, D41, D42, D43, D44, D45, D46 have not served summons and the same is pending against you for adjudication and is posted on 30.01.2023 for your appearance by the Hon'ble Court. Hence make it convenient to appear before the Hon'ble Court on 30.01.2023 at 10:30 a.m. either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law. Hence, this NOTICE,

//BY ORDER OF THE COURT//
M. VIGNESWAR REDDY
SATEESH KUMAR
Advocates
1-4-71/2E, Street No.8,
Opposite to Heritage Fresh,
Habsiguda, Hyderabad-500007

IN THE COURT OF THE HON BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A.NO 528 OF 2021
IN
O.S.NO.553 OF 2021

BETWEEN:
RAMIDI PRIYANKA ... PLAINTIFF
AND
RAMIDI JANGA REDDY AND OTHERS ... DEFENDANTS

To,
R2.Smt. V.Divya Latha, W/o V. Naveen Reddy D/o R.Janga Reddy, R/o H.No. 1-25,Godumakunta, Keesara Mandal,Medchal- Malkajgiri District-501301
R6. SUNNAM CHALAMAIAH,S/o. S.Vekataiah, R/o. 3-77,Vikkiralapeta, Kandukuru Mandal, Prakasham District, A.P
R7. EMMADYASHETTT JAYANTH CHANDRA KUMAR,S/o. E. Kishan Kumar, R/o. Plot No. 312 & 313,Flat No. 102, Road No. 6, Moosapet, Anjaneya Nagar X Road, Balanagar, Sanathnagar, Medchal-Malkajgiri District.
R8.Smt. NITTALA SWAPNA,W/o. N.Laxmi Prabhakar Rao,R/o. H.No. 32-80/17, Plot No. 77, Sy.No. 123, 9 th Avenue, Sainik Nagar, Extension, Behind Seshachalam Textiles, Tirumalagiri, Hyderabad -500 056.
R 10. UPPUTURI RAMANAYYA,S/o. U.Venkateshwarlu, R/o. H.No. 13-1/25,Sai Puri Colony, Malkajgiri, Hyderabad.
R 11. KOTHAPALLY ROSHAIAH,S/o.Venkata Subhaiah, R/o. 1-1-29/2/65/1,Plot No. 65, Maruthi Nagar,Jai Javan Colony, Kapra, Secunderabad.
R12. PEDDA NARAYANA SWAMY DASARI, S/o. Balaiah, R/o. 9-201, Plot No. 51 P,Venkatadri Nagar,Nagaram (V), Keesara, (M), Medchal-Malkajgiri(DT).
R13. SAINAPURAM VINOTHNA,D/o. Sainapuram Laxma Reddy, R/o. H.No. 10-27/6,Mosra, Nizamabad -503 206.
R14. SAINAPURAM LAXMA REDDY,S/o. Sainapuram Potha Reddy,R/o. H.No. 10-27/6, Mosra, Nizamabad -503 206.
R15. BOTLA KOTESHWARA RAO YADAV, S/o. China Nageshwara Rao, R/o. Plot No. 37, Siddartha Nagar Colony, Dammaiguda (v), Keesara (M), Medchal –Malkajgiri (Dt).
R17. MOHAMMAD QAMERUDDIN KHAN, S/o. MD. Yousf Khan, R/o. Plot No. 17, Haridaspally Road, Darga Ahammedgudda Village, Keesara Mandal, Medchal –Malkajgiri District.
R18. THATHITOTI RAJA RAO, S/o Th. Kondaiah, R/o H.No. 30-801,Shiva Nagar, Kanajiguda, Alwal, Hyd
R19. BATTU SRINIVAS, S/o. B.Mallesh,R/o. H.No. 30-801,Shiva Nagar, Kanaji Guda,Alwal, Hyd.
R20. MARAPAREDDY PAVAN KUMAR,S/o. Late. M. Vasudeva Reddy, R/o. H.No. 15-145/22/1, Kondaram Nagar, Saroornagar, Hyderabad-35.
R21. Raman Madhan Mohan Reddy S/o Malyadri, R/o H.No. 3-5-1,Lingasamudram Mandal, Thimma reddypalem,Prakasam District- 523114
R22. PARANANDI MADHAV RAO S/o. Parnandi, Venkata Surya Rao, R/o. H.No. 16-11-16, Prashanth Nagar, Malakpet, Amberpet, Sripuram Colony, Hyderabad -500 036.
R23. P SEETARATNAM W/o. P.Venkata Surya Rao, R/o. Plot No. 53/16-11-20/4/7/A,Sripuram Colony, Backside More Super Market,Malakpet, Hyderabad -036.
R25. LAXMI W/o. Late Ramdass, R/o. H.No. 8-3-148,Kummarguda, Second Bazar, Secunderabad, 500 025.
R27. GANGAVARAPU VENKATA RAO,S/o. G. Roshaiah, R/o. H.No. 2-36,Vikkiralapeta, Kandukuru Mandal, Prakasam District.
R28. SAMI VENKATA NAGRAJ KUMAR, S/o. S. Venkata Subba Rao, R/o. H.No. 12-5-34, Old Bank Bazar, Kandukur Village,& Mandal, Prakasam District.
R29. KUMARI SAMI ANUSHA,D/o. S. Venkata Subba Rao,R/o. H.No. 12-5-34,Old Bank Bazar, Kandukur Village, & Mandal,Prakasam District.
R30. MANDA BALAMANI,W/o. M. Pandurangam, R/o. H.no. 11-1-843,ChintaBavi, Chilkalguda, Secunderabad,500 061.
R31. MANDA SATHISH S/o. M Pandurangam, R/o. H.No. 11-1-843, Chinta Bavi, Chilkalguda, Secunderabad -500 061.
R32. PALLAPU VASU S/o. P. Musalaiah, R/o. Plot No. 1/,Tirumalgherry, Vanitha Colony, Secunderabad -500 015.
R37. O MALATHI W/o. Maheshwar Rao, R/o. H.No. 44-382/2,Tirumala Nagar, Hyderabad.
R38. GULLAPANENI SINGAIAH S/o. G. Narsimham, R/o. Sakhavaram,Prakasham District.
R39. CH MATHANAMMA D/o. Ch. Venkateshwaralu ,R/o. H.No. 29-1382/2, Kakatiya Nagar, Samatha Nagar, Malkajgiri, Hyderabad.
R40. GULLAPANENI SULOCHANA W/o. Singaiah, R/o. Sakhavaram,Prakasam District.
R41. MADAVA RAO S/o. Not known to the Plaintiff , General Secretary, NJR Colony, R/o. Cheeryal Village, Medchal-Malkajgiri District.
R42. KISHAN RAO S/o. Gopal Rao, NJR President, NJR Colony, Age about 66 years, Occ: Retd. Service, R/o. Cheeryal Village, Medchal-Malkajgiri District.
R43. THE SUB-REGISTRAR Keesara, O/o. The Sub-Registrar,Keesara, Medchal- Malkajgiri District.
R44. The DISTRICT COLLECTOR, Medchal-Malkajgiri District.
R45. THE REVENUE DIVISIONAL OFFICER Medchal- Malkajgiri Division.
R46.THE PANCHAYAT SECRETARY Gram Panchayat, Cheeryala,Keesara Mandal, Medchal –Malkajgiri District.

NOTICE

Please take notice that the Petitioner/Plaintiff herein had filed the I.A.No. 528 of 2021 in O.S.No.553 OF 2021 against Respondents /Defendants not to change the suit schedule property. The above Respondents/Defendants who are arrayed as Respondent No.2, R6, R7, R8, R10, R11, R12, R13, R14, R15, R17, R18, R19, R20, R21, R22,R23, R25, R27, R28, R29, R30, R31, R32, R33, R37, R38, R39, R40, R41,R42, R43, R44, R45, R46 have not served summons and the same is pending against you for adjudication and is posted on 30.01.2023 for your appearance by the Hon'ble Court.Hence make it convenient to appear before the Hon'ble Court on 30.01.2023 at 10:30 a.m. either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law.Hence, this NOTICE,

//BY ORDER OF THE COURT//
M. VIGNESWAR REDDY
SATEESH KUMAR
Advocates
1-4-71/2E, Street No.8,
Opposite to Heritage Fresh,
Habsiguda, Hyderabad-500007

IN THE COURT OF THE HON BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A.NO 526 OF 2021
IN
O.S.NO.553 OF 2021

BETWEEN:
RAMIDI PRIYANKA ... PLAINTIFF
AND
RAMIDI JANGA REDDY AND OTHERS ... DEFENDANTS

To,
R2.V DIVYA LATHA,W/o. V.Naveen Reddy, D/o. R.Janga Reddy,R/o. H.No. 1-25, Godumakunta, Keesara Mandal, Medchal-Malkajgir Dist-501301.
R6. SUNNAM CHALAMAIAH,S/o. S.Vekataiah, R/o. 3-77,Vikkiralapeta, Kandukuru Mandal, Prakasham District, A.P
R7. EMMADYASHETTT JAYANTH CHANDRA KUMAR,S/o. E. Kishan Kumar, R/o. Plot No. 312 & 313,Flat No. 102, Road No. 6, Moosapet, Anjaneya Nagar X Road, Balanagar, Sanathnagar, Medchal-Malkajgiri District.
R8.Smt. NITTALA SWAPNA,W/o. N.Laxmi Prabhakar Rao,R/o. H.No. 32-80/17, Plot No. 77, Sy.No. 123, 9 th Avenue, Sainik Nagar,Extension, Behind Seshachalam Textiles, Tirumalagiri, Hyderabad -500 056.
R 10. UPPUTURI RAMANAYYA,S/o. U.Venkateshwarlu , R/o. H.No. 13-1/25,Sai Puri Colony, Malkajgiri, Hyderabad.
R 11. KOTHAPALLY ROSHAIAH,S/o.Venkata Subhaiah, R/o. 1-1-29/2/65/1,Plot No. 65, Maruthi Nagar,Jai Javan Colony, Kapra, Secunderabad.
R12. PEDDA NARAYANA SWAMY DASARI, S/o. Balaiah, R/o. 9-201, Plot No. 51 P,Venkatadri Nagar,Nagaram (V), Keesara, (M), Medchal-Malkajgiri(DT).
R13. SAINAPURAM VINOTHNA, D/o. Sainapuram Laxma Reddy, R/o. H.No. 10-27/6,Mosra, Nizamabad -503 206.
R14. SAINAPURAM LAXMA REDDY,S/o. Sainapuram Potha Reddy,R/o. H.No. 10-27/6, Mosra,Nizamabad -503 206.
R15. BOTLA KOTESHWARA RAO YADAV,S/o. China Nageshwara Rao, R/o. Plot No. 37,Siddartha Nagar Colony, Dammaiguda (v),Keesara (M), Medchal –Malkajgiri (Dt).
R17. MOHAMMAD QAMERUDDIN KHAN,S/o. MD. Yousf Khan, R/o. Plot No. 17,Haridaspally Road, Darga Ahammedgudda Village, Keesara Mandal, Medchal –Malkajgiri District.
R19. BATTU SRINIVAS,S/o. B.Mallesh,R/o. H.No. 30-801,Shiva Nagar, Kanaji Guda, Alwal, Hyderabad.
R20. MARAPAREDDY PAVAN KUMAR, S/o. Late. M. Vasudeva Reddy, R/o. H.No. 15-145/22/1,Kondaram Nagar, Saroornagar, Hyderabad 500 035.
R22. PARANANDI MADHAV RAO S/o. Parnandi, Venkata Surya Rao, R/o. H.No. 16-11-16, Prashanth Nagar, Malakpet, Amberpet, Sripuram Colony, Hyderabad -500 036.
R23. P SEETARATNAM W/o. P.Venkata Surya Rao, R/o. Plot No. 53/16-11-20/4/7/A,Sripuram Colony, Backside More Super Market,Malakpet, Hyderabad -036.
R24. THANNEERU PARAMESHWARA RAO, S/o. T. Venkateshwarulu, R/o. H.No. 156/1, Sri Nagar, Vignan Public School, Sainikpuri, Malkajgiri, Medchal Malkajgiri, District.
R25. LAXMI W/o. Late Ramdass, R/o. H.No. 8-3-148, Kummarguda, Second Bazar, Secunderabad, 500 025.
R27. GANGAVARAPU VENKATA RAO,S/o. G. Roshaiah, R/o. H.No. 2-36,Vikkiralapeta, Kandukuru Mandal,Prakasam District.
R28. SAMI VENKATA NAGRAJ KUMAR, S/o. S. Venkata Subba Rao, R/o. H.No. 12-5-34, Old Bank Bazar, Kandukur Village,& Mandal, Prakasam District.
R29. KUMARI SAMI ANUSHA, D/o. S. Venkata Subba Rao,R/o. H.No. 12-5-34,Old Bank Bazar, Kandukur Village, & Mandal,Prakasam District.
R30. MANDA BALAMANI,W/o. M. Pandurangam, R/o. H.no. 11-1-843,ChintaBavi, Chilkalguda, Secunderabad,500 061.
R31. MANDA SATHISH S/o. M Pandurangam, R/o. H.No. 11-1-843, Chinta Bavi, Chilkalguda, Secunderabad -500 061.
R32. PALLAPU VASU S/o. P. Musalaiah, R/o. Plot No. 1/,Tirumalgherry, Vanitha Colony, Secunderabad -500 015.
R35. UPPUTURI VENKATA RAO S/o. U.Venkateshwarlu, R/o. H.No. 2-114, Mynampadu, Prakasam District.
R37. O MALATHI W/o. Maheshwar Rao, R/o. H.No. 44-382/2,Tirumala Nagar, Hyderabad.
R38. GULLAPANENI SINGAIAH S/o. G. Narsimham, R/o. Sakhavaram,Prakasham District.
R39. CH MATHANAMMA D/o. Ch. Venkateshwaralu ,R/o. H.No. 29-1382/2, Kakatiya Nagar, Samatha Nagar, Malkajgiri, Hyderabad.
R40. GULLAPANENI SULOCHANA W/o. Singaiah, R/o. Sakhavaram,Prakasam District.
R41. MADAVA RAO S/o. Not known to the Plaintiff , General Secretary, NJR Colony, R/o. Cheeryal Village, Medchal-Malkajgiri District.
R42. KISHAN RAO S/o. Gopal Rao, NJR President, NJR Colony, Age about 66 years, Occ: Retd. Service, R/o. Cheeryal Village, Medchal- Malkajgiri District.
R43. THE SUB-REGISTRAR Keesara, O/o. The Sub-Registrar,Keesara, Medchal- Malkajgiri District.
R44. The DISTRICT COLLECTOR, Medchal- Malkajgiri District.
R45. THE REVENUE DIVISIONAL OFFICER Medchal- Malkajgiri Division.
R46.THE PANCHAYAT SECRETARY Gram Panchayat, Cheeryala, Keesara Mandal, Medchal –Malkajgiri District.

NOTICE

Please take notice that the Petitioner/Plaintiff herein had filed the I.A.No. 526 of 2021 in O.S.No.553 OF 2021 against Respondents/Defendants restraining them from interfering with the suit schedule property. The above Respondents /Defendants who are arrayed as Respondent No.2, R6, R7, R8, R10, R11, R12, R13, R14, R15, R17,R19, R20, R22, R23, R24, R25, R27, R28, R29, R30, R31, R32, R33, R35,R37, R38, R39, R40, R41, R42, R43, R44, R45, R46 have not served summons and the same is pending against you for adjudication and is posted on 30.01.2023 for your appearance by the Hon'ble Court.Hence make it convenient to appear before the Hon'ble Court on 30.01.2023 at 10:30 a.m. either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law. Hence, this NOTICE,

//BY ORDER OF THE COURT//
M. VIGNESWAR REDDY
SATEESH KUMAR
Advocates
1-4-71/2E, Street No.8,
Opposite to Heritage Fresh,
Habsiguda, Hyderabad-500007

గ్లోబల్ స్కూల్స్ ఫౌండేషన్‌తో గ్లెన్‌డేల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యం

నవతెలంగాణ-అంబర్‌పేట

గ్లెన్‌డేల్ అకాడమీ, గ్లెన్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లను కలిగి ఉన్న హైదరాబాద్‌లోని అత్యుత్తమ అంతర్జాతీయ విద్యా సమూహంలో ఒకటైన గ్లెన్‌డేల్ ఎడ్యుకేషన్, సింగపూర్ ఆధారిత గ్లోబల్ స్కూల్స్ ఫౌండేషన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ప్రయోజనాలు గ్లెన్‌డేల్ కమ్యూనిటీకి జీఎస్ఎఫ్ స్మార్ట్ స్కూల్స్ విస్తృత యాక్సెస్ లభిస్తుంది. సాంకేతిక నైపుణ్యం, విద్యలో డేటా అనలిటిక్స్, కో-కరిక్యులర్ యాక్టివిటీస్ సహా వ్యక్తిగతీకరించిన లెర్నింగ్ ప్రోగ్రామ్‌లను మరింత ప్రోత్సహిస్తుంది. అదనంగా గ్లెన్‌డేల్ ఉపాధ్యాయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ జీఎస్ఎఫ్ పాఠశాలల్లో తమ సహచరులతో కలిసి పని చేయడం ద్వారా నైపుణ్యాలను, వృత్తిపరమైన అభివృద్ధిని విస్తరించుకునే అవకాశాన్ని పొందుతారు. అంతర్జాతీయంగా కొత్త-వయస్సు అభ్యాస పద్ధతులను అన్వేషించే బాగా-పరిశోధించిన కంటెంట్‌కు వారి ప్రాప్యతను విస్తరించారు. జీఎస్ఎఫ్ ఇంటర్నేషనల్ స్టూడెంట్/టీచర్ సహకారాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు, యూనివర్సిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లతో సహా అనేక అంతర్జాతీయ అవకాశాలను అందిస్తుంది. ఇవి విద్యార్థులను ఉన్నత చదువుల కోసం మార్గనిర్దేశం చేయడానికి ప్రతి ఏడాదీ 150 మంది విశ్వవిద్యాలయ ప్రతినిధులను పొందుతాయి. జీఎస్ఎఫ్ విద్యార్థులు ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, హార్వర్డ్, యూసీ బర్కిలీ, ఇతర ఐవీ లీగ్ కళాశాలలతో సహా ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ఆఫర్‌లను అందుకుంటారు. గ్లెన్‌డేల్ అసిస్టెంట్ డైరెక్టర్ మిను సలూజా మాట్లాడుతూ "ఈ జీఎస్ఎఫ్ భాగస్వామ్యం మా విద్యార్థుల్లో లక్షణాన్ని, నైపుణ్యాన్ని పెంపొందించడానికి మా ప్రోగ్రామ్‌ను మరింత బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నాం. విద్యార్థులు ప్రపంచ నాయకులుగా మారడానికి మా సామర్థ్యాలను బలోపేతం చేయడానికి జీఎస్ఎఫ్‌తో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నాం. మా విద్యార్థి సంఘంతో ఈ భాగస్వామ్య సానుకూల ప్రభావాన్ని చూడడానికి సంతోషిస్తున్నాం" అని తెలిపారు. జీఎస్ఎఫ్ సహ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌అతుల్ తెముర్నికర్ మాట్లాడుతూ "నాణ్యత, శ్రేష్ఠతతో వచ్చే క్యారెక్టర్, విలువల ఆధారిత విద్యపై అద్భుతమైన నిబద్ధతను కనబరిచిన గ్లెన్‌డేల్ ఎడ్యుకేషన్‌తో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం, జీఎస్ఎఫ్ ఆవిష్కరణ సామర్థ్యాలు హైదరాబాద్, చుట్టుపక్కల రాష్ట్రాల్లోని విద్యార్థులకు అత్యుత్తమ అంతర్జాతీయ విద్యను అందించే మా మిషన్‌ను వేగవంతం చేయడంలో మాకు సహాయపడతాయని మేం విశ్వసిస్తున్నాం' 'అని పేర్కొన్నారు.



పరిశుభ్రతపై దృష్టి సారించాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-అంబర్‌పేట

పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి ఎస్ఎఫ్ఐలను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని గంగానగర్ కమలానగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఈ సందర్భంగా రోడ్ల పైన ప్రభుత్వ స్కూల్ దగ్గర చెత్తను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని అధికారులను సూచించారు. చుట్టుపక్కల ప్రజలు కూడా అధికారులకు జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించాలనీ, రోడ్ల పైన చెత్త వేయకుండా చెత్త ఆటోలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే బాబు, బి.నర్సింగ్ యాదవ్, లక్ష్మణ్‌గౌడ్, గాజుల గోపాల్, నర్సింగ్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు అండగా ఉంటా

నవతెలంగాణ-అంబర్‌పేట

పేద విద్యార్థుల చదువుల కోసం నిరంతరం అండగా ఉంటానని మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పలుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజుగౌడ్, నర్సింగ్ ముదిరాజ్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

బీసీలు అంటే అడుక్కునే బిచ్చగాళ్లు కాదు

- రాబోయే రోజుల్లో దొరల పాలనకు చరమగీతం పాడతారు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
- నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ, ఎస్సీ, ఎస్టీలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్క లేకుండా పోయిందనీ, రాబోయే రోజుల్లో దొరల పాలనకు చరమగీతం పాడతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకపోతే, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించకపోతే, గురుకులాల్లో ప్రతి విద్యార్థికీ రూ.లక్షా 25వేలు ఖర్చు చేస్తున్నారని చెబుతున్నారనీ, రూ.లక్షా 25వేలు ఇవ్వకపోతే రాష్ట్రంలో కేసీఆర్ కో హటావో బీసీలకు బచావో అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి దొరల ప్రభుత్వం బీసీల పట్ల అనుసరిస్తున్న గడీల పాలనను ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్రంలో అర శాతం అధికారంలో ఉన్న వారిని 60శాతం ఉన్న బీసీలు మిమ్మల్ని అడుక్కోవాలా అనీ, బీసీలు ఏమైనా బిచ్చగాళ్లు అనుకుంటున్నారా అనీ, బీసీలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మీ వైఖరిని వెంటనే మార్చుకుని 12లక్షల మంది పేద విద్యార్థుల చదువులకు భరోసా ఇచ్చి సాఫీగా కొనసాగాలంటే పెండింగ్‌లో ఉన్న రూ.3250 కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కట్టాల్సింది సచివాలయం, కలెక్టరేట్ల భవనాలు కాదనీ, సంక్షేమ భవనాలు నిర్మించాలన్నారు. బీసీల వ్యతిరేక చర్యలు. మానుకోకపోతే ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న దొరల పాలన చివరిది కాబోదుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు బైరి రామకృష్ణ, బడేసాబ్, శ్రీనివాస్ గౌడ్, సింగం నాగేష్, ఇంద్రమ్, బత్తిని రాజు, మల్లికార్జున్, విజయ్, నాగరాజు, గౌతమ్, సాయి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మిథున్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీల పోస్టర్స్‌ను శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు పెర్కశ్యామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు వలమలకృష్ణ, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు పడాల సతీష్, జహీర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాగయ్య, శ్యామ్ సుందర్, శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు.

800 ఏండ్ల ఇస్లామిక్ స్వర్ణయుగం ప్రదర్శన

- మార్గదర్శకంగా ముస్లిం శాస్త్రవేత్తలు, వారి ఆవిష్కర్తలు
- ఆకట్టుకున్న విద్యార్థుల క్రియేషన్‌లు

నవతెలంగాణ-అంబర్‌పేట

స్ప్రింగ్‌ఫీల్డ్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఇస్లామిక్ శాస్త్రవేత్తలు, వారి ఆవిష్కర్తలపై టోలీచౌకిలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో ఇస్లామిన్ స్వర్ణ యుగం పేరుతో ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం మొదటి రోజు ప్రదర్శన జరిగింది. 8వ శతాబ్దం నుంచి 14వ శతాబ్దం మధ్య కాలం మానవజాతి చరిత్రలో ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక వికాసానికి విశేషమైన కాలమే ఇస్లాం స్వర్ణయుగం. ఇస్లాం పెరుగుదల, వ్యాప్తి ఒక గొప్ప శాస్త్రీయ, మేధో విప్లవాన్ని ప్రేరేపించింది. ముస్లిం శాస్త్రవేత్తలు గణితశాస్త్రం, వైద్యం, ఖగోళ శాస్త్రం, ఆప్టిక్స్, రసాయన శాస్త్రంలో గణనీయమైన అభివృద్ధిని సాధించారు. కానీ 800 ఏండ్ల ఈ గొప్ప వారసత్వం యూరో-కేంద్రీకృత సంస్కృతితో కప్పివేయబడింది. ఇస్లాంకు సంబంధించిన చాలా ఆవిష్కరణలు ఈ రోజు ప్రజలకు చాలా తక్కువ మందికే తెలుసు. ఈ నేపథ్యంలో స్ప్రింగ్ ఫీల్డ్స్ ఎడ్యుకేషన్ ముస్లిం శాస్త్రవేత్తల సహకారం, గణితం, సైన్స్, లాంగ్వేజ్, ఆర్ట్, ఆర్కిటెక్చర్, లైఫ్‌స్టైల్ రంగాల్లో వారి ఆవిష్కరణలను మోడల్స్, కళాఖండాలు, విద్యార్థుల ప్రదర్శనలను గ్రాండ్ ఎగ్జిబిషన్ రూపలోం ప్రదర్శించింది. ఈ ఎగ్జిబిషన్‌ను యునెస్కో మాజీ అధ్యక్షుడు అష్గర్ హుస్సేన్, తెలంగాణ ప్రభుత్వ టీఎంఆర్ఈఐఎస్ అకాడమిక్ హెడ్ ఎం.ఎ.లతీఫ్ అటెర్, స్ప్రింగ్‌ఫీల్డ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ అంజుమ్ బాబుఖాన్, జయాన్ బాబుఖాన్ ప్రారంభించారు. స్ప్రింగ్‌ఫీల్డ్స్ డైరెక్టర్ డాక్టర్ అంజుమ్ బాబుఖాన్ ఆలోచన, అతీర్ మద్దతుతో నిర్వహించారు. ఈ సందర్భంగా మిస్టర్ అష్గర్ హుస్సేన్ విద్యార్థుల విస్తృత పరిశోధన, ప్రదర్శనను ప్రశంసించి మాట్లాడారు. మన గొప్ప వారసత్వం గురించి మనం గర్వపడాలన్నారు. ఈ వారసత్వానికి మనం కనెక్ట్ అవ్వాలనీ, కమ్యూనికేట్ చేయాలనీ, సహకరించాలన్నారు. లతీఫ్ అటెర్ తన పరిశోధన గురించి మాట్లాడుతూ ముస్లిం శాస్త్రవేత్తలపై మొట్టమొదటి ప్రదర్శన చేయడానికి మా దివంగత వ్యవస్థాపక డైరెక్టర్ బషీరుద్దీన్ బాబుఖాన్ తనను ప్రేరేపించారనీ, ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అనేక ప్రదర్శనలను మెరుగుపరచడం, నిర్వహించడం కొనసాగించారు. ప్రదర్శనకు 60కి పైగా పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్‌లో అన్ని వర్గాల ప్రజలు, వయస్సు వర్గాల ప్రజలు పాల్గొనవచ్చు.





కంటినవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వెలుగు వైద్య శిబిరాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లాల్ సింగ్, డిప్యూటీ కమిషనర్ డీ ఈ నాయక్. ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రామ్ చందర్, వినోద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

40 నెంబర్ బస్సు మార్గాన్ని క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్

అశోక్‌నగర్ మీదుగా హిమయత్ నగర్‌కు వెళ్ళే 40 నెంబర్ బస్సు మార్గాన్ని దారి మళ్లించడంపై గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, నార్త్ జోన్ డీసీపీ ట్రాఫిక్ ఎన్.ప్రకాష్ రెడ్డిని కలిసి సంబంధిత అంశంపై వినతిపత్రం అందజేశారు. బస్సు మార్గాన్ని దారి మళ్లించడం వల్ల ఉద్యోగస్తులకు, స్కూల్, కాలేజీ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్‌కు ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్సు మార్గాన్ని తిరిగి పునరుద్ధించాలనీ విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన నార్త్ జోన్ డీసీపీ ట్రాఫిక్ సమస్యపై అధికా రులతో సమీక్షించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు అన్నారు. ఇటీవల సికింద్రాబాద్‌లో డెక్కన్ మాల్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదానికి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ గాయపడిన క్షతగాత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఇక ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలలో అగ్ని ప్రమాదాలపై ముఖ్యంగా షాపింగ్ మాల్స్‌లు, ఫ్యాక్టరీలలో ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రదేశాల్లో అవగాహన పెంచుకునే విధంగా కృషి చేయాలనీ, ఈ విషయంలో ప్రభుత్వం ఉన్నత అధికారులతో కమిటీని వేసి ఇక ముందు సమస్యలు రాకుండా చూడాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలనీ, వారిని అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ హైదరాబాద్ ఇండియన్ పెద్ద కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షుడు నవీన్, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు జగదీష్ తదితరులు సంయుక్త ప్రకటన చేశారు.

ఓయూ పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం 47 సబ్జెక్ట్స్ లాలో గత డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించిన పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ఫలితాలశ్రీఅ ఓయూ వీసీ ప్రొ.రవీందర్, ఓయూ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.ఐ.పాండురంగారెడ్డి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణతో కలిసి పరిపాలనా భవన్ లో విడుదల చేశారు. మొత్తం 9వేలా 776 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 6 వేలా 656 మంది హాజరయ్యారనీ, దానిలో 1508 మంది అంటే 22.66శాతం అర్హత సాధించారని ప్రొ.పాండు రంగారెడ్డి చెప్పారు. వ్యక్తిగత ర్యాంకుల కోసం యూనివర్శిటీ అధికారిక వెబ్ సైట్ www.osmania.ac.in నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని పోస్ట్ ద్వారా ఎలాంటి ర్యాంక్ కార్డులు పంపబడవని సూచించారు. అబ్బాయిలు 784 (22.43%), అమ్మాయిలు 724 (22.92 %), అర్హత సాధించినట్లు చెప్పారు.

త్వరలోనే ఇంటర్వ్యూలు..?

ఇక పీహెచ్డీ ప్రవేశ పరీక్షల్లో అర్హతలు సాధించిన అభ్యర్థుల కోసం త్వరలోనే సంబంధించిన డీన్స్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఓయూ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. 47 విభాగాల్లో కలిపి మొత్తం 479 సీట్లు అందుబాటులో ఉండగా దాని కోసం 1508 అభ్యర్థులు అర్హత సాధించారు. మరి ఎలా తదుపరి కార్యాచరణ చేస్తారో వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ, కంట్రోలర్ ప్రొ.బి.శ్రీనగేష్, ప్రొ.రెడ్యా నాయక్, ప్రొ.రాజేంద్ర నాయక్, ప్రొ.అక్తర్ అలీ, ప్రొ.వర్ధిని, డా.సాధన పాల్గొన్నారు.



సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్ర భాగంలో నిలుపుతాం

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్ర భాగంలో నిలుపుతున్నామనీ, ప్రజల్లో అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాల పట్ల అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సూచించారు. 'లష్కర్ అభివృద్ధి క్యాలెండర్'ను పద్మారావు గౌడ్ సితాఫల్‌మండీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు మల్లూరి అనిల్ కుమార్, గరికపోగుల చంద్రశేఖర్, తోబుల విష్ణు రూపొందించిన 'పజ్జన్న అధ్వర్యంలో లష్కర్ అభివద్ధి క్యాలెండర్' ఆవిష్కరణలో కార్పొరేటర్ రాసురి సునీత, యువ నాయకులు తీగుళ్ల కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, రమేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డును రద్దు చేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

కల్లుగీత వృత్తిదారులు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి మరణిస్తే ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డును రద్దు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సర్ఫరాజు అహ్మద్‌ను కలిసి కల్లుగీత కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం చైర్మన్ బాలగోని బాలరాజు గౌడు కన్వీనర్ అలీ వెంకన్న గౌడ్ వర్కింగ్ చైర్మన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షలా 18 వేల మంది కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అనేక కారణాలతో మూతపడ్డ కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కల్లుగీత సొసైటీలకు వైన్సులు బార్లలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కల్లుగీత కార్మికుడికి రూ.5వేల పెన్షన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ వైస్ చైర్మన్ గడ్డమీద విజయ్ కుమార్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతగాని ఐలన్‌గౌడ్ పాల్గొన్నారు.

వీఎస్టీ వర్కర్ల సంక్షేమం, కంపెనీ అభివృద్ధికి నూతన యూనియన్ కమిటీ సభ్యులందరూ కృషి చేయాలి

- నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

వీఎస్టీ కార్మికుల సంక్షేమం, కంపెనీ అభివృద్ధికి వీఎస్టీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ సభ్యులందరూ సమిష్టి కృషి చేయాలని వీఎస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వీఎస్టీ కార్మికులకు వచ్చే ఆగస్టు నెల నుంచి అమలు జరిగే నూతన వేతన సవరణలో మంచి వేతనాలు పెరిగేలా తమవంతు కృషి చేస్తామన్నారు. బాగ్‌లింగంపల్లిలోని వీఎస్టీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. నాయిని నర్సింహరెడ్డి ఆశయ సాధన కోసం వీఎస్టీ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందన్నారు. ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఈ యూనియన్ ఎన్నికల్లో తనను ఐదు సార్లు గెలిపించిన కార్మికులకు రుణపడి ఉంటానని తెలిపారు. కార్మికులకు సీనియారిటీ ప్రకారం రావాల్సిన ప్రమోషన్లు, ఇతర సౌకర్యాలు వచ్చేలా పాటుపడతానని చెప్పారు. యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఐలి ప్రభాకర్, కోశాధికారిగా డి.నరేందర్ గౌడ్, చీఫ్ ఉపాధ్యక్షుడుగా హరిసాల్వేస్టన్ (బాబీ), ఉపాధ్యకులుగా ఎం.రాజేందర్ రెడ్డి, ఎం.రాములు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎం.రవీందర్ యాదవ్, అసిస్టెంట్ ప్రధాన కార్యచర్యులుగా పి.వెంకట్రామరెడ్డి ఎం.మధుసూదన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ తారీస్, సహాయ కార్యనిర్వాహక కార్యదర్శిగా జె.శంకర్, ప్రచార కార్యదర్శిగా డి.మల్లేష్, సహాయ ప్రచార కార్యదర్శులు సి.సత్యనారాయణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా కార్మికుల సంక్షేమం, కంపెనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కమిటీలో స్థానం కల్పించినందుకు యూనియన్ 1. అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓయూ పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పీహెచ్డీ ప్రవేశ పరీక్ష 2022లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని విద్యార్థి నాయకులు శుక్రవారం ఓఎస్ డి ప్రొ.రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రవేశ పరీక్ష వంద మార్కులకు కాకుండా 70 మార్కులకు నిర్వహించి ఓసీ విద్యార్థులకు 50శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 40శాతం కనీస అర్హత మార్కులు పెట్టడం ద్వారా చాలామంది విద్యార్థులు క్వాలిఫై కాలేకపోయారని తెలిపారు. కనీస అర్హత మార్క్స్ పెట్టడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల విద్యార్థులు చాలామంది ఆయా శాఖలలో అర్హత కాలేకపోయారన్నారు. ఈ పరీక్షలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస అర్హత మార్క్స్ లేకుండా ఇంటర్వ్యూలకు పిలవాలని కోరారు. నెట్, సెట్ ఉన్న విద్యార్థులు సైతం ప్రవేశపరీక్ష క్వాలిఫై కాలేకపోవడం వల్ల వారు సైతం నష్టపోయారనీ, కొన్ని డిపార్ట్మెంట్లలో ఖాళీలు ఉన్న సీట్లకు సంబంధించిన విద్యార్థులు కూడా అర్హత పొందలేనీ, తర్వాత మెరిట్ వచ్చిన మార్కుల పరంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు ఇంటర్వ్యూలకు పిలిచి ఆయా ఖాళీలను నింపాలని కోరారు. బీసీ విద్యార్థులకు 20 మార్కులుగా ఓసీలకు 25 మార్కులకు అర్హత మార్కులు తగ్గించాలనీ,



ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులకు ఎలాంటి అర్హత మార్కులు లేకుండా ఇంటర్వ్యూకు పిలవాలని డిమాండ్ చేశారు. కొన్ని డిపార్ట్మెంట్లలో ఉదాహరణకు కెమిస్ట్రీలో 37 ఖాళీలు ఉంటే 26 మంది అర్హత పొందారనీ, లింగ్విస్టిక్స్‌లో 13 ఖాళీలు ఉంటే నలుగురు అర్హత పొందారనీ, స్టాటిస్టిక్స్‌లో 11 ఖాళీలు ఉంటే ఒక్కరూ అర్హత పొందారనీ, మెకానికల్ ఇంజినీరింగ్ లో 48 ఖాళీలు ఉంటే 39 మంది అర్హత పొందారనీ, కెమికల్ టెక్నాలజీలో 26 ఖాళీలు ఉంటే ఒక్కరూ అర్హత పొందారనీ, టెక్స్ టైల్ టెక్నాలజీలో 10 ఖాళీలు ఉంటే ఒక్కరు కూడా అర్హత పొందలేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దశరథ్, శరత్ నాయక్, అశోక్ నాయక్, చందు, శివ, ప్రశాంత్, రాజు నేత పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ బిజినెస్ డైనమిక్స్ ఇన్ గ్లోబల్ మార్కెట్ పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం (ఎంబీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల సెమినార్ హాల్‌లో" అడ్వాన్స్ డ్ బిసినెస్ డైనమిక్స్ ఇన్ గ్లోబల్ మార్కెట్" అనే అంశంపై ఆన్ లైన్ ఆఫ్ లైన్ మోడ్‌లో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ప్రపంచం మొత్తం ఆన్‌లైన్ ప్లాటుఫామ్ ద్వారా కనెక్ట్ అయ్యిందన్నారు. ఇలాంటి కాన్ఫరెన్స్‌లు సెమినార్‌లు నిర్వహించడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బనారస్ హిందూ విశ్వ విద్యాలయం ఐఎంఎస్ డైరెక్టర్ ప్రొ.సుజిత్ దూబే, కేరళ యూనివర్సిటీ ప్రొ.చంద్ర శేఖరన్, కురుక్షేత్ర యూనివర్సిటీ ప్రొ.ప్రదీప్, కలకత్తా యూనివర్సిటీ ప్రొ.సువాసిస్ సాహ ఆన్‌లైన్ లో ప్రసంగించారు. దుబాయ్, కజికిస్థాన్, యూఎస్ఏ, యూకె నుంచి 120 మంది వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్, హెడ్ ప్రొ.డి.శ్రీరాములు, కాన్ఫిరేన్స్ కన్వీనర్స్ ప్రొ.వై.జహంగీర్, ప్రొ.ఆర్.సంపత్ కుమార్, ప్రొ.స్మిత సాంబ్రాణి, ప్రొ.వి.సుధ, ప్రొ.డి.నాగేశ్వర్ రావు, డా.కె.జి.చంద్రిక, డా.డి.విద్యా సాగర రావు, డా.వి.సమున్నత, ప్రొఫెసర్స్, పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎంపీ పవన్ కుమార్ సూచించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన పథకం, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల పథకం అమలు చేస్తుందని తెలిపా రు. నిరుద్యోగులైన యువతీ యువకులు ఔత్సాహికులు ఆసక్తిగల అభ్యర్థులు కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో ఈనెల 26వ తేదీన జరగనున్న అవగాహనా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఈ పథకం ద్వారా ఉత్పత్తి పరిశ్రమలకు గరిష్ట పరిమితి రూ.25 లక్షలు, సేవల రంగానికి రూ.10 లక్షలు గతంలో ఇచ్చేవారనీ, ప్రస్తుతం వాటి స్థానంలో కొత్త మార్గదర్శకాల ప్రకారం తయారీ రంగ పరిశ్రమలకు రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలు, సేవ రంగానికి రూ.20 లక్షలకు పెంచినట్టు తెలిపారు. కనీస విద్యార్హత ఎనిమిదో తరగతి వరకు అయితే సేవా రంగానికి రూ.ఐదు లక్షలు, తయారీ రంగానికి రూ. 20 లక్షల వరకు అందజేస్తారనీ, ఆపై చదివిన వారు సేవారంగంలో రూ.20 లక్షలు, తయారీ రంగంలో రూ.50 లక్షల వరకు అర్హులవుతారని తెలిపారు. ఆసక్తి కలవారు www kviconline.gov.in హెూటల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా క్షేత్ర సహాయ అధికారి నారపాక నవీన్ కుమార్‌ను 9490000777 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సుబ్రమణ్యం, సంజీవరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ హనుమంతు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ తెలంగాణ స్వచ్ఛ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యక్షులు పి.బాలనర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఓ.శంకర్, గౌరవ అధ్యక్షులు విట్టల్ రావి, కులకర్ణి, యూనియన్ కమిటీ సభ్యులు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

రౌడీషీటర్ దారుణ హత్య..



నవతెలంగాణ-బంజారాహిల్స్

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. రౌడీషీటర్ అజహర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా కత్తులతో పొడిచి చంపినట్టు సమాచారం.ఎంఎస్ ముక్తాకు చెందిన అజహర్ హత్యకు కుటుంబ కలహాలే కారణంగా భావిస్తున్నట్టు తెలుస్తోంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని ఉస్మానియా ఆస్పత్రికి పోలీసులు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 30వ డివిజన్ కు వచ్చే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మిదాని డిపో మేనేజర్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేసినట్టు కార్పొరేటర్ బీమిడి స్వప్న జంగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గతంలో 30వ డివిజన్‌లో బస్సు సౌకర్యం ఉండేదని.. డ్రయినేజీ నిర్మాణ పనుల సమయంలో బస్సు రాకపోకలు నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో బస్సు సర్వీస్ ను పునః ప్రారంభించాల్సిందిగా కోరినట్టు తెలిపారు. అందుకు డిపో మేనేజర్ ఆంజనేయులు సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం డిపో డివిజనల్ మేనేజర్ జగన్ ను కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. సెర్వే ఇంచార్జి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్ నివారణ..!



నవతెలంగాణ-కంటోన్మెంట్

దేశవ్యాప్తంగా మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) కేసులు రెండో స్థానంలో ఉన్నాయి. అయితే సరైన సమయంలో లక్షణాలను గుర్తించడం ద్వారా ఈ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చు. గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) తో సంబంధం కలిగి ఉంటుంది. అయితే ఈ వైరస్ ఎక్కువ కాలం తర్వాత బహిర్గతం కావడం వల్ల గర్భాశయ క్యాన్సర్‌కు కారణమవుతుంది. ఈ క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు వినియోగించాల్సిన వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్, డైరెక్టర్ అండ్ చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ విభాగం డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ చెబుతున్నారు. జనవరిని ప్రతీ సంవత్సరం "గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్)" అవగాహన నెల గా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన దత్తాత్రేయ మాటల్లో..

సర్వైకల్ క్యాన్సర్ అంటే..?

గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్) వద్ద వచ్చే క్యాన్సర్‌ను సర్వైకల్ క్యాన్సర్ అంటారు. ఈ భాగం గర్భాశయానికి కింది భాగంలో ఉండే సన్నటి ప్రదేశం. పేరుకు తగ్గట్టు ఇది గర్భాశయ ముఖద్వారంలా పనిచేస్తుంది. ఇది గర్భాశయాని యోనితో కలిపి ఉంచుతుంది. మిగతా అన్ని క్యాన్సర్లతో పోలిస్తే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను చాలా సులువుగా నివారించవచ్చు. క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించడం దీనికి ఉత్తమ పరిష్కారం. సర్వైకల్ క్యాన్సర్‌కు చికిత్స కూడా చాలా సులభం. దీన్ని ఎంత ముందుగా గుర్తిస్తే అంత తేలిగ్గా చికిత్స చేయించవచ్చు.

కారణాలు

సర్వైకల్ క్యాన్సర్ ముఖ్యమైన కారణాల్లో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ప్రధానమైనది. దాదాపు సగం జనాభాలో జీవితంలో ఏదో ఒక సమయంలో హెచ్ పీవీ వైరస్‌ను కలిగి ఉంటారు. అయితే అందరిలోనూ ఇది సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీయదు.

-ఈ వైరస్ సెక్స్ ద్వారా ఒక్కరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. అయితే తక్కువ వయసులోనే సెక్స్‌లో పాల్గొనడం మొదలుపెట్టిన మహిళల్లో, మొదలుకొని, ఎక్కువమంది భాగస్వాములతో సెక్స్‌లో పాల్గొనే సందర్భాల్లో హెచ్ పీవీ వైరస్ సోకే అవకాశం మరీ ఎక్కువ.

-పీరియడ్స్ మధ్య తేలికపాటి రక్తస్రావం

-సాధారణ ఋతు రక్తస్రావం కంటే ఎక్కువ లేదా ఎక్కువ సమయం ఉండటం

-మెనోపాజ్ తర్వాత రక్తస్రావం

-పొత్తి కడుపులో నిరంతరంగా నొప్పి

-హెచ్ పీవీ వైరస్‌తో పాటు పొగతాగటం, ఎయిడ్స్, ఐదేండ్ల కంటే ఎక్కువ కాలం గర్భనిరోధక మాత్రలు వాడటం వంటివి కూడా సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీసే రిస్క్ ఫ్యాక్టర్లు కొన్ని.

నివారణ ఎలా?

సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణలో పాప్ స్మియర్ అనేది క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ఉపయుక్తమైన పరీక్ష.21 ఏండ్లు నిండిన మహిళలు మొదలుకొని, సెక్స్ లో పాల్గొనడం ప్రారంభించి మూడేండ్లు దాటిన ప్రతీ మహిళా తప్పనిసరిగా క్రమం తప్పకుండా పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవాలి. అంటే మహిళలందరూ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం అవసరం.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ అంటే..?

శక్తివంతమైన వైరస్, బ్యాక్టీరియాలను తట్టుకోవడానికి మన శరీరం "యాంటీబాడీస్" ను తయారు చేస్తుంది. అయితే హెచ్ పీవీ వైరస్ విషయం లో మాత్రం మన శరీరం ఎలాంటి యాంటీబాడీస్‌లను తయారు చేయదు. అందువల్ల ఒక్కసారి ఇన్ఫెక్షన్ వస్తే అది జీవితాంతం ఉండిపోతుంది. అది సర్వైకల్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇప్పించడం వల్ల అది శరీరంలో యాంటీబాడీస్‌ను తయారుచేసి హెచ్ పీవీ వైరస్ నుంచి శరీరాన్ని కాపాడుతుంది. హెచ్‌పీవీ వ్యాక్సిన్.. యోని క్యాన్సర్, గర్భాశయం ముఖద్వారం వద్ద వచ్చే క్యాన్సర్లను నివారిస్తుంది. అమెరికన్ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ వారి సిఫార్సు ప్రకారం 11 ఏండ్లు నిండిన ప్రతీ ఆడపిల్లకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలి. అయితే తొమ్మిదేండ్లు నిండిన వారి నుంచి 18 ఏండ్ల వరకు ఉండే ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చు. ఈ వ్యాక్సిన్ 6 నెలల వ్యవధిలో మూడు సార్లు ఇప్పించాలి. దీనివల్ల సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చు.

రెగ్యులర్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్‌తో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. సర్వైకల్ క్యాన్సర్ మెరుగైన ఫలితం కోసం అవకాశాలు ముందస్తుగా గుర్తించడం. సకాలంలో చికిత్స చేయడం ఎంతో ముఖ్యం.



డాక్టర్ సత్య దత్తాత్రేయ

రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలి



నవతెలంగాణ-బాలానగర్

ప్రభుత్వ విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండా ఎగరవేసే ప్రతి ప్రాంతంలో అంబేద్కర్ చిత్రపటాన్ని కచ్చితంగా పెట్టాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలంటూ శుక్రవారం హైదరా బాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు కు ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ పరిపాలన రాజ్యాంగం ఆధారంగా జరుగుతున్నదన్నారు. కానీ ఆ రాజ్యాంగం రచించిన డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక చోట్ల అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రాజ్యాంగ రచయితను సమాజానికి దూరం చేస్తున్నారన్నారు. ఇది సమాజంలో ఆరోగ్యకర పరిణామం కాదని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయనను భారత సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కావున జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు జాతీయ పతాకం ఎగరవేసే అన్నిచోట్ల ఖచ్చితంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ వై.విఠల్, అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొవొల్ల విజయకుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ జెడి.రమేష్, మహిళా నాయకురాలు పెద్దేటి జ్యోతి, నాయకులు జైభీమ్ గిరి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తేజ్ పాల్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటి వెలుగు కేంద్రాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే జి సాయన్న కోరారు. బీఆర్ఎస్ ఏడో వార్డు న్యూ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు తేజ్ పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే సాయన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందరికీ కంటి వెలుగును ఇచ్చేందుకు గాను ఉచిత పరీక్షల నిర్వహిస్తున్నారని, అవసరమైన వారికి ఆపరేషన్లు చేయడం ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చే కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు తేజ్ పాలతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాగా ఇంటింటికి వెళ్లి కంటి వెలుగు శిబిరాన్ని ఉపయోగించుకోవాలని తేజ్‌పాల్ స్థానికులకు చెప్పి కేంద్రానికి తరలించారు .



మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధతకు చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఒప్పించాలని ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఉపకులాల నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్ నగర్ లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తన వంతు కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఎస్సీ ఉపకులాలు చేస్తున్న వర్గీకరణ పోరాటానికి తన మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉప కులాల నాయకులు చింతల రామలింగం, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, రసమల్ల యాదగిరి మాదిగ, సంగి మహేష మాదిగ, మట్ట నరసయ్య మాల, సెఫూర్ కుమార్, కిరణ్ కుమార్ మల్లేశ్వరి , అరేకటిక జ్యోతి, ఎసైరు రాణీ, మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ నెంబర్ల ద్వారా ఆర్టీఏకు రూ. 31.66 లక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్యాన్సీ నంబర్ల ద్వారా మరోసారి రవాణాశాఖకు కాసుల వర్షం కురిసింది. కేవలం ఒక్కరోజులోనే ఆ శాఖ ఖజానాకు భారీగా ఆదాయం వచ్చింది. శుక్రవారం సెంట్రల్ జోన్‌లోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల ఈ-వేలంలో వినియోగ దారులు పోటీపడ్డారు. ఈ వేలం ద్వారా సుమారు రూ.31,66,464 ఆదాయం వచ్చిందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండు రంగ నాయక్ తెలిపారు. ఇందులో ప్రీమియర్ ఇన్ఫో సిటీ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ తమ విలువైన కారు కోసం రూ.9.51లక్షలు వెచ్చించి టీఎస్09 ఎఫ్‌జెడ్ 9999 నంబర్ సొంతం చేసుకుంది. అదే విధంగా రాజే శ్వరీ స్కిన్ అండ్ హెయిర్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్ తమ విలువైన కారు కోసం రూ.7.25లక్షలకుపైగా చెల్లించి టీఎస్09 జీఏ 0001 నంబర్‌ను దక్కించుకున్నారు.

ఇక ఎం.వెంకట్ రావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థ తమ కారు కోసం రూ.2.20 లక్షలకుపైగా వెచ్చించి టీఎస్09 జీఏ 0009 నెంబర్‌ను సొంతం చేసుకోగా.. స్నేహ కెనటిక్ పవర్ ప్రాజెక్ట్ ప్ర.లిమిటెడ్ తమ విలువైన కారు కోసం రూ.1.35లక్షలు చెల్లించి టీఎస్09 జీఏ 0007 నంబర్‌ను సొంతం చేసుకుంది. ధని కన్సలెంట్స్ ఎల్‌ఎల్‌పీ తన కారు కోసం రూ.1.35లక్షలు చెల్లించి టీఎస్09 జీఏ 0003ను కైవసం చేసుకున్నారు.

పమాద స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బేగంపేట

మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన సికింద్రాబాద్ ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక బస్తీ కాబిబోలిని సందర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో ఇంటికి వెళ్లి అక్కడి ప్రజలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు . తాను ఎమ్మెల్యేగా ఉండగా తానే ఈ బస్తీ వాసులకు పట్టాలు అందించానని చెప్పారు. నాటి వృద్ధులు ఆమెను గుర్తు పట్టి ముచ్చటించారు. బస్తీ ప్రజలను తాను ఆదుకుంటానని ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఇలాంటి పెను ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పొగకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి 1000 మాస్కులు పంపిణీ చేస్తామన్నారు.

కాబిబోలి బస్తీలో వైద్య పరీక్షలు



నవతెలంగాణ-బేగంపేట

అగ్ని ప్రమాదం జరిగిన రాధా ఆర్కేడ్ పక్కనే ఉన్న కాబిబోలి బస్తీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ సమత ఆధ్వర్యంలో వైద్య బృందం వచ్చి బస్తీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బస్తీలో గురువారం కమ్ముకున్న దట్టమైన పొగలతో కొంత మందికి గొంతు , ఊపిరి తీసుకోవడంలో కొంత ఇబ్బందులు తలెత్తాయి . సుమారు 70 మందిని పరీక్షించిన వైద్యులు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

అగ్ని ప్రమాద తీవ్రత ఇంకా కొనసాగుతుండటంతో చాలా మంది బస్తీ వాసులు ఇండ్లకు తాళాలు వేసి బయటే కనిపించారు . ఇంట్లో వంట చేసుకునే పరిస్థితి లేకపోవడంతో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర ఆధ్వర్యంలో బస్తీ వాసులకు ఉదయం అల్పాహారం , మధ్యాహ్న భోజన వసతి కల్పించారు. 15 ఇండ్ల పాక్షికంగా దెబ్బతినడంతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి రూ .10 వేల నగదును

నగర మాజీ మేయర్ బొంతు బొంతు రామ్మోహన్ , చర్లపల్లి డివిజన్ బొంతు శ్రీదేవిలను ఐజి కాలనీ నుంచి అనుముల వెంకట్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, చికెన్ సెంటర్ కృష్ణ వీఆర్ కాలనీ బిచ్చప్ రాజు, అధికారులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు.



నవతెలంగాణ-కాప్రా

కళల వల్లే జాతికి గుర్తింపు



నవతెలంగాణ-కల్చరల్

ఏ జాతి గుర్తింపు అయినా భాష, సంస్కృతి, కళల ఆధార పడి ఉంటుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నిర్వ్యాహణలో రాగోత్సవం పేరిట రెండు రోజుల పాటు సంధ్య రాగం, ఒక రోజు ఉదయ రాగం సంగీత కార్యక్రమం శుక్రవారం ఆరంభమయ్యాయి. ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని ఉత్సవాన్ని ఆరంభించి మాట్లాడారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ రమణ అధ్యక్షత వహించిన సభ లో పోలీస్ ఉన్నతాధి కారి సుమతీ పాల్గొన్నారు.

శోభన్ బాబు సుమన్‌లు పరిపూర్ణ నటులు



నవతెలంగాణ-కల్చరల్

సాంఘీక చిత్రలలో కానీ పౌరాణిక పాత్రలలో కానీ సరిపోయే పరిపూర్ణ నటులు శోభన్ బాబు, సుమన్ లని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రే య ప్రశంసించారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ శుభోదయం గ్రూప్ నిర్వ్యాహణలో శోభన్ బాబు జయంతి జరిగింది. ముఖ్య అతిథిగా దత్తాత్రేయ పాల్గొని శోభన్ బాబు జీవిత సాఫల్య పురస్కరం సుమన్‌కు, శోభన్ బాబు స్మారక పురస్కారాలు శత చిత్ర నిర్మాత రామ సత్యనారాయణకు, నూతన నటుడు సాయి కృష్ణ కు బహు కరించి మాట్లాడారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ నాయకులు
- జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ -ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ముందు శుక్రవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. జోనల్ పరిధిలోని పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ జోనల్ పరిధిలోని హయత్ నగర్, ఎల్బీనగర్ ,సరూర్‌నగర్, సర్కిల్ పరిధిలోని వందలాది మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో అనేకమంది పారిశుధ్య కార్మికులు మృత్యువాత పడ్డారు. ఇటీవల దుర్గమ్మ అనే కార్మికురాలు ఆటోనగర్‌లో రోడ్లు శుభ్రం చేస్తున్న సమ యంలో వాహనం ఢీ కొని మృతి చెందింది. దాంతో అగ్రహించిన కార్మికులు తమ సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాకు దిగారు.

ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సహజ మరణా నికి 20 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని కోరారు. వయసు మళ్లి పని చేయలేక పోయిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలి అన్నారు. విధులను నిలిపివేసిన వారికి ఈఎస్ఐ, పిఎఫ్, ద్వారా వచ్చే బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వృద్ధుల స్థానంలో వారి వారసులను నెలరోజుల లోపే ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు నిర్ణయించాలని డిమాండ్ చేశారు, సూపర్వైజర్లకు 34,000 చెల్లించాలని అదేవిధంగా



అలవెన్స్ రూ. 3000 చెల్లించాలని కోరారు. అర్హులైన జీహెచ్ఎంసీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కుటుంబానికి దహనం సంస్కారం కోసం రూ. 30 వేల ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈఎస్ఐ, పిఎఫ్ లకు సంబంధించి బెనిఫిట్స్‌ను కార్మికులకు వెంటనే చెల్లించడం కోసం జిహెచ్ఎంసి లో ఒక అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఇదిలా ఉండగా పారిశుధ్య కార్మికుల సమస్యలను అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి. ఆగ్రహించిన సీఐటీయూ నాయకులు అధికారులు వచ్చి వినతిపత్రం తీసుకోవాలి అని డిమాండ్ చేయడంతో ఇంజనీరింగ్ అధికారులు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. అంత కు ముందు పారిశుధ్య కార్మికుల వినతిపత్రంను ఇన్ వార్డ్ లో ఇవ్వాలని అధికారులు చెప్పడంతో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి కార్యాలయంలో ధర్నా కు దిగడంతో జీహెచ్ఎంసీ ఎస్ ఈ అశోక్ రెడ్డి, డి ఈ కోటేశ్వర రావులు వచ్చి వినతిపత్రం తీసుకొన్నారు. రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కమిటీ సభ్యులు ఎం వీరయ్య, జీహెచ్ఎంసీ సీఐటీయూ అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, జీహెచ్ఎంసీ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎదులాబాద్ పంచాయతీలో ఎంపీఓ తనిఖీ



నవతెలంగాణ ఘట్ కేసర్

ఘట్కేసర్ మండల పరిధి ఎదులాబాద్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న పలు అక్రమాలపై ఎంపీఓ నంద కిషోర్ శుక్రవారం పలు రికార్డులు పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకున్నా రు. గ్రామ పంచాయతీలో సర్పంచ్ ప్రోద్భలంతో కార్యదర్శి బిల్ కలెక్టర్లు అడ్డదారిలో అనుమతులతో పాటు నకిలి రిసిప్టులు ఇస్తూ అక్రమ నిర్మాణాల దారుల నుంచి పంచాయితీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నారని, వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదులతో గత వారం రోజుల క్రితం డీపీఓ పంచాయితీలో రికార్డులు పరిశీలించిన విషయం తెలిసిందే. తిరిగి శుక్రవారం అకస్మిత తనిఖీకి వెళ్ళిన ఎంపిఓ నందకిషోర్‌కు అక్కడ ఉన్న ఉపసర్పంచ్ ఉప్పులింగేశ్వర్ రావు, వార్డు సభ్యులు శ్రీనివాస్, అంజనేయులు, గణేష్, సురేష్‌లు మరోమారు ఎంపిఓకు వినతి పత్రం అందజే శారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ పంచాయతీకి రావాల్సిన ఆదాయా నికి గండికొడుతున్నారని, రికార్డులు మార్చుతున్నారని, తమ అడిగిన రికార్డులు ఇవ్వడం లేదని చెప్పారు. ఏడాది కాలంలో గ్రామ పంచాయితీకి రూ. 20 లక్షలకు పైగా ఆదాయానికి గండికొట్టారని ఆరోపించారు. ఎంపీఓ ముందు కార్యదర్శి, ఉపసర్పంచ్ మధ్య వాగ్వివాదం జరగడం అక్కడున్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది. పలు అక్రమాలకు పాల్పడిన వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని పాలకవర్గం సభ్యులు డిమాండ్ చేశారు.

సర్పంచ్, కార్యదర్శి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారంటూ మరోవారు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యలకు ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వర్ రావు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు శ్రీనివాస్, అంజనేయులు, గణేష్, సురేష్‌లు కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలసి వినతి పత్రం అందజేశారు.

కవులకు, కళాకారులకు గౌరవం దక్కింది

నవతెలంగాణ -ఎల్బీనగర్

కర్మన్‌ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో సర్వసౌభాగ్య దేవీత్రయ గీతా జ్ఞాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐ.వి.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చింది అన్నారు. తెలంగాణ వచ్చాకే కనీ వినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన మన కవులు, కళాకారులకు తెలంగాణ వచ్చాకే, తగిన గౌరవం, గుర్తింపు దక్కింది అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగుతున్నది తెలిపారు. రాష్ట్రంలో ఒక్క యాదాద్రి మాత్రమే కాదు వేములవాడ, కోమరవెల్లి ఇలా అన్ని దేవాలయాల అభివృద్ధి జరిగింది అన్నారు. అతి పురాతన, కాకతీయ కాలం నాటి దేవాలయాల పునరుద్ధరణ, జీర్ణోద్ధరణ జరుగుతున్నది. ధూప దీప నైవేద్యాలకు నోచని చిన్న చిన్న గుడులు, గోపురాలు కూడా ఇవ్వాళ కళకళలాడుతున్నాయి అని అయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం గడ్డి అన్నారం అధ్యక్షులు బాలరాజు గుప్త, శ్రీనివాస్ గుప్త, ఎల్ఐసి ఆనంద్, సూరిశెట్టి బాలమ్మ సింహ్మాయ్య గుప్త,తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకున్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - మీర్‌పేట్

మహేశ్వరం నియోజ వర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించు కున్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్ర మం శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేసుకొని మాట్లాడుతూ అంధత్వ రహిత రాష్ట్రమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తెలంగాణ బిడ్డల కండ్లల్లో కాంతులు నింపేందుకే ఈ కార్యక్రమం తీసుకున్నట్టు పేర్కొన్నారు. దేశంలోనే ఈ పథకం గొప్పదని ప్రశంసించారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సాయినాథ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సరూర్‌నగర్

గోవులను అక్రమంగా తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి రావినూతల శశిధర్ అన్నారు. శుక్రవారం రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ, వరంగల్, ఇబ్రహీం పట్నం హైవే పై పికేట్ ఏర్పాటు చేయాలి అని, గోవులను తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్ చేయాలి అన్నారు.యువత మత్తు, గంజాయి , డ్రగ్స్ తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాక సుధాకర్ ,మురారి , మహేశ్వరం అసెంబ్లీ కో-కన్వీనర్ బెనగరబోయిన సురేష్, సరూర్ నగర్ డివిజన్ కన్వీనర్ నవత్ శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భాగ్యనగర్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి ఉడత నవీన్, సమితి సెంట్రల్ కమిటీ సభ్యులు శశిధర్ మురారి శివ పవన్ ప్రభాకర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్ డివిజన్‌లోని తొరూర్ రోడ్డు కట్ట మైసమ్మ దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న ఎస్ ఎన్ డీ పీ నాలా పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి శుక్రవారం అధికారులతో కలసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా పనుల్లో వేగవంతం పెంచాలని, కాలనీ వాసులు కూడా నాలా నిర్మాణా పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా బాతుల చెరువు వద్ద నుండి బంజార కాలనీ అవుట్ లెట్ల వరకు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. డివిజన్ లోని బతుల చెరువు దగ్గర నుంచి బంజారా కాలనీ అవుట్ లెట్ల వరకు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రంక్ లైన్ నిర్మాణా పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణలను పాటించే విధంగా ఎపటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, ప్రస్తుతం ఉన్న మంచి నీటి పైప్ లైన్ వీలైనంత త్వరగా ట్రంక్ లైన్ నిర్మాణా పనులను పూర్తి చైయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శేఖర్ రెడ్డి,ఈ ఈ కృష్ణయ్యభాజపా మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఈఈ కృష్ణయ్య , వాటర్ వర్క్స్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ ఘట్కేసర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ముఖ్య అతిథి ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గె మల్లేశం కురుమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, జిల్లా కురుమ సం ఘం అధ్యక్షులు చీర సురేష్ , జిల్లా నాయకులు గొంగల్ల బాలేష్ , పోచారం మున్సిపాల్టీ కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి కాశయ్య , స్థానిక కురుమ నాయకులు నర్రి శంకర్, వడి బాలరాజు, గోధుమకుంట వార్డ్ మెంబర్ లు చీర రజిత శ్రీ మహేష్ , శేఖర్, వినోద్, గూదె రవి తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ డిపోకు అధిక ఆదాయం

నవతెలంగాణ-నాగోల్

బండ్లగూడ ఆర్టీసీ డిపోకు రోజువారి కంటే శుక్రవారం అధిక ఆదాయం రావడంతో టీఎస్ఆర్టిసి అధికారులు ,సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ ఉప ప్రాంతీయ అధికారి జి. జగన్ డిపో అధికారులను, సిబ్బందిని అభినందించారు. కిలోమీటర్ ధర 60 రూపాయల 43 పైసలు కాగా కిలోమీటర్ సంపాదన 64 రూపాయల 28 పైసలు వచ్చిందని బండ్లగూడ డిపో మేనేజర్ ఎన్ రమేష్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కొనసాగించాలని కోరుతూ అధికారి జగన్ అధికారులకు, కార్మికులకు , సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేశారు.

